CHANDU RK NEWS

Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో
నూతనంగా ప్రారంభించిన
యువతరం తెలుగు దినపత్రిక లో
పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు,
నియోజకవర్గ ప్రతినిధులు,
మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749
7013007309

సంపుటి : 02 సంచిక : 320 , పేజీలు : 08, వెల రూ. 4 రూ/ గురువారం 05- 06 - 2025

పోలండ్ అధ్యక్షుడిగా కరోల్ ఎన్నిక

పోలండ్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో కన్జర్వేటివ్ లా అండ్ జస్టిస్ పార్టీకి చెందిన కరోల్ నవ్‌రొకి(42) ఎన్నికయ్యారు.

వార్సా: పోలండ్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో కన్జర్వేటివ్ లా అండ్ జస్టిస్ పార్టీకి చెందిన కరోల్ నవ్‌రొకి(42) ఎన్నికయ్యారు. అత్యంత ఉత్కంఠగా సాగిన పోరులో నౌరొకికి 50.89% శాతం ఓట్లు రాగా, ప్రత్యర్థి, వార్సా మేయర్ రఫాల్ ట్రస్ కోవ్‌స్కీకి మిగతా 2లో

నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

ఆఫ్రికా దేశం నైజీరియా ను
భారీ వర్షాలు ముంచెత్తాయి.

ఈ వర్షాల కారణంగా సంభవించిన
వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి.

ఆఫ్రికా దేశం నైజీరియా ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మోక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య మిగతా 2లో

వారి త్యాగాలకు అవమానం

రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోడీని పెద్దన్నగా పొగడ్తలో ముంచేసి, గల్లీకి వచ్చి తరువాత అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
తెలంగాణ ప్రజల ఆశలను, బీఆర్ఎస్, కాంగ్రెస్ వమ్ము చేశాయని,
తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.
అప్పులు ఊబిలో ఉన్న రాష్ట్రం ధనిక రాష్ట్రంగా మారడం తథ్యమన్నారు.

రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోడీని పెద్దన్నగా పొగడ్తలో ముంచేసి, గల్లీకి వచ్చి తరువాత అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల ఆశలను, బీఆర్ఎస్, కాంగ్రెస్?వమ్ము చేశాయని, తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. మిగతా 2లో

సన్న బియ్యం ఓ ట్రెండ్ సెట్టర్..
పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రం..
పదేళ్లలో ట్రిలియన్ ఎకానమీ.. 2047 నాటికి 3
ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ: రేవంత్
ముఖ్యఅతిథిగా హాజరైన జపాన్
కితాక్యూమ నగర మేయర్ టకేచి
కవులు, కళాకారులకు రూ.కోటి చొప్పున పురస్కారం
స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047
నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ల ఎకానమీగా
తీర్చిదిద్దడంలో తెలంగాణ అగ్రభాగాన నిలువనుందని
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.
తెలంగాణ రైజింగ్-2047 నినాదంతో పదేళ్లలో
రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్ది.
2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా మార్చే
లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.
దేశంలోనే గాక ప్రపంచంలోనే తెలంగాణను నంబర్
వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు
సిద్ధం చేస్తుందని తెలిపారు.
పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో
అభివృద్ధి పథంలో నడిపించే ప్రయత్నంలో ప్రజలు
కలిసిరావాలని పిలుపునిచ్చారు.
'రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ప్రజల ఆకాంక్షలు
నెరవేరలేదు. కట్టు బానిసత్వాన్ని
తెలంగాణ సమాజం సహించదు.
మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా
శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం
రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం.
కేవలం 8 నెలల్లో 25,35,964 మందికి
రూ.20,617 కోట్లు మాఫీ చేశాం.

2047 నాటికి ప్రపంచంలోనే
నంబర్ 1గా తెలంగాణ

ఆ దిశగా ప్రణాళికలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన

ప్రజా ఆలోచనలే ఆచరణగా ప్రజా ప్రభుత్వం ముందుకు..

రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం.

పదేళ్లలో నాశనమైన వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నాం

అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

హైదరాబాద్: స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణ అగ్రభాగాన నిలువనుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మిగతా 2లో

నా పేరు కవిత... నేనెప్పుడూ ప్రజలపక్షమే

- రాష్ట్రం నుంచి ప్రపంచ స్థాయి సాహిత్యం రావాలి
- పాలకులు ఎవరున్నా ప్రశ్నించాల్సిందే: ఎమ్మెల్సీ కవిత
- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యువకవుల సమ్మేళనం
- తెలంగాణ నుంచి ప్రపంచ స్థాయి సాహిత్యం రావాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. మిగతా 2లో

కవితపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?



⌘పార్టీ కి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు.

⌘కవిత మాటల పైన ఇప్పటివరకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు స్పందించలేదని, దెయ్యాలు, కోవర్టుల గురించి నోరు మెదపడం లేదని అన్నారు.

పార్టీ కి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. మిగతా 2లో

గంజాయి బ్యాచ్‌కు వైఎస్ జగన్ అండదండలా?

జగన్‌ను చూసి జాలిపడటం తప్ప ఇంకేం చేయలేం

జగన్ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు: రఘురామకృష్ణరాజు

గంజాయి బ్యాచ్ ను కలవడమేంటని జగన్ కు రఘురామ ప్రశ్న

పోలీసులపై హత్యాయత్నం చేసినవారికి జగన్ అండదండలా? అని మండిపాటు

నన్ను కస్టడీలో కొట్టించింది జగనే అంటూ తీవ్ర వ్యాఖ్యలు

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మిగతా 2లో

అమరావతి తప్ప సీమ, ఉత్తరాంధ్ర పట్టడం లేదు

వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ 'బాబు'

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా వంచించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారని మాజీ డిప్యూటీ సీఎం ఎస్‌జీ అంజద్‌బాషా ధ్వజమెత్తారు.

కాళ్లు కడిగి కన్యాదానం చేసిన మామ ఎన్టీ రామారావు స్థాపించిన పార్టీ, ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకుని ఆయనకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు నేడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసగించారని విమర్శించారు.

కడప : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా వంచించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మిగతా 2లో

ఎవరికైనా ఇలాగే భూములు ఇస్తారా

- ఉర్సా భూములపై కూటమి సర్కార్ కు గుడివాడ అమర్నాథ్ సవాల్
- ఉర్సా భూముల వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమేనా అని ప్రశ్నించిన గుడివాడ అమర్‌నాథ్
- ప్రభుత్వ జీవో లేకుండా లోకేశ్ దీనిపై మాట్లాడటమేమిటని అమర్‌నాథ్ నిలదీత
- ఎవరికైనా ఇలాగే భూములు ఇస్తారా అని ప్రశ్నించిన అమర్‌నాథ్ మిగతా 2లో

ఏడాది కాలంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష
భూగర్భ డ్రైనేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై చర్చ
పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్న లోకేశ్
మంగళగిరి నియోజకవర్గంలో త్వరితగతిన రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు.
మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది కాలంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేశ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.
మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి మొదటి విడతగా సుమారు 3 వేల మందికి శాశ్వత పట్టాలు అందజేయడం జరిగింది.
రెండో విడతలో 2,500 ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

మంగళగిరిలో త్వరలోనే రెండో దశ
ఇళ్ల పట్టాల పంపిణీ

ఉండవల్లి నివాసంలో అధికారులతో మంత్రి నారా లోకేశ్ సమావేశం

మంగళగిరి నియోజకవర్గంలో త్వరితగతిన రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది కాలంలో చేపట్టిన అనేక అభివృద్ధి మిగతా 2లో

రేషన్ వాహనాల రద్దు.. ప్రజలకు మరో వెన్నుపోటు

- సమావేశంలో మాట్లాడుతున్న కారుమూరి
- చౌక దుకాణాల వద్ద జనం పడిగాపులు
- క్యూలో నిల్చోలేక ప్రాణాలు కోల్పోతున్న వృద్ధులు
- ప్రజలకు ఏది బాగున్నా.. చంద్రబాబుకు నచ్చడం లేదు మిగతా 2లో

పోలండ్ అధ్యక్షుడిగా కరోల్ ఎన్నిక

49.11% ఓట్లు పోలయ్యాయి. రెండు వారాల క్రితం జరిగిన మొదటి రౌండ్ ఓటింగ్ సమయంలో ఈయూ, నాటో అనుకూల పార్టీల మధ్య నెలకొన్న తీవ్ర విభేదాలు తేటతెల్ల మయ్యాయి.సాయంత్రం ప్రకటించిన ఎగ్జిట్ పోల్ ఫలితాల్లో రఫాల్ ట్రస్కోవ్స్కీ ముందంజలో ఉన్నారు. కేవలం రెండు గంటల్లోనే ఫలితం తారుమారవడం గమనార్హం. ఓటమిని అంగీకరించిన ట్రస్కోవ్స్కీ సోమవారం నవ్రొకికి అభినందనలు తెలిపారు. మాజీ బాక్సర్, చరిత్రకారుడు, అయిన నవ్రొకికి ఎటువంటి రాజకీయ అనుభవం లేదు. నవ్రొకికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ప్రకటించడం విశేషం. ఆయనకే గెలుపు అవకాశాలున్నాయని కూడా వ్యాఖ్యానించారు. నవ్రొకి ఎన్నికల కార్యక్రమాల్లో అమెరికా జెండాలు సైతం కనిపించడం గమనార్హం. వైట్‌హౌస్‌కు రావా లంటూ నెల క్రితమే నవ్రొకిని ట్రంప్ ఆహ్వానించారు.

నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

రోజురోజుకూ పెరుగుతున్నది. దాదాపు 700 వందల వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. ఉదయం అకస్మాత్తుగా కుండపోత వర్షం కురవడంతో దాదాపు ఐదు గంటల్లోనే భారీ వరద పట్టణాన్ని ముంచెత్తిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ వరదలకు ఇప్పటి వరకూ 200కి పైగా మృతదేహాలను గుర్తించారు. మరో 500 మంది ఆచూకీ గల్లంతైంది. వారంతా వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గల్లంతైన వారిలో ఎవరూ సజీవంగా ఉండే అవకాశం లేనందున సహాయక చర్యలు నిలిపివేస్తున్నట్లు స్థానిక అధికారి ముసా కాంబోకు విలేకరులకు తెలిపారు.నైగర్ రాష్ట్రంలో వాణిజ్యపరంగా మోక్వా కీలక ప్రాంతం. ఇక్కడ భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అకస్మాత్తుగా వరదలు ముంచెత్తడంతో ప్రాణ నష్టం అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రెండు రోడ్లు, రెండు బ్రిడ్జీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇక ఈ వదరలకు వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వందలాది ఇళ్లు కొట్టుకుపోయాయి. అనేక మంది గాయపడ్డారు.

నా పేరు కవిత... నేనెప్పుడూ ప్రజలపక్షమే

హైదరాబాద్ : తెలంగాణ నుంచి ప్రపంచ స్థాయి సాహిత్యం రావాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. తెలంగాణ సాహిత్యం, సంస్కృతి వర్ధిల్లడం ద్వారానే ఈ నేల సమృద్ధిగా ఉంటుందన్నది తెలంగాణ జాగృతి విశ్వాసమని పేర్కొన్నారు. చిన్నారులు బతుకమ్మ పాటలు నేర్చుకోవడం ద్వారా, యువత సాహిత్య రంగంలోకి ప్రవేశించడం ద్వారా కనీసం మరో వందేళ్ల వరకైనా మన సంస్కృతి, సాహిత్యాలు విరాజిల్లుతాయని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ హాల్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కవిత మాట్లాడుతూ ధిక్కార స్వభావం తెలంగాణ కవుల సొంతమని గుర్తు చేశారు. యువ వికాసం పథకానికి శ్రీకాంతాచారి పేరు పెట్టాలన్నందుకు.. సీఎం రేవంత్ ఆ కార్యక్రమాన్నే రద్దు చేసుకొన్నారని మండిపడ్డారు. ఇలాంటి కుట్రలకు వ్యతిరేకంగా కవులు, రచయితలు, కళాకారులు గళమెత్తాలని కోరారు. ఇది ఒక రకంగా తెలంగాణ జాగృతి విజయమని వ్యాఖ్యానించారు. "ఇవాళ మా నాన్న అధికారంలో లేనందున ప్రశ్నించమంటున్నానని అనుకుంటున్నారేమో.! కవులు ఎప్పుడూ ప్రజల పక్షాన ప్రశ్నించాల్సిందే.. అప్పుడే అభివృద్ధి దిశగా సమాజం ముందుకు సాగుతుంది. నా పేరే కవిత. నేనెప్పుడూ ప్రజల పక్షమే ఉంటాను" అని వ్యాఖ్యానించారు. కవి సమ్మేళనంలో వివిధ జిల్లాలకు చెందిన 55మంది యువతీ, యువకులు తాము రాసిన కవిత్వాన్ని సభలో చదివి వినిపించారు.

కవితపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

ఈ మేరకు ఆయన తాజాగా సీఎల్పీలో మీడియా మాట్లాడారు. కవిత మాటల పైన ఇప్పటివరకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు స్పందించలేదని, దెయ్యాలు, కోవర్టుల గురించి నోరు మెదపడం లేదని అన్నారు. హరీశ్‌రావుకు దమ్ముంటే ముందు కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదని హరీశ్‌రావు చెబుతున్నారని, పాపం హరీశ్‌రావు .. చాలా అమాయకంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఉంటే కదా ఏ పార్టీతోనైనా పొత్తు పెట్టుకునేదని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, స్వయంగా కేసీఆర్ కూతురే బయటపెట్టారని వివరించారు.బీజేపీ, బీఆర్ఎస్ అక్రమ సంబంధాన్ని కవిత సాక్ష్యాలతో సహా బయట పెట్టిందన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కావడం ఖాయం.. సరైన సయమంలో ఇద్దరు ఒకటై పోతారు.. ఈటల రాజేందర్ మధ్యవర్తిగా వ్యవహారం జరుగుతుందనే ప్రచారం ఉందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మిగలదని ఆరోపించారు. హరీశ్‌రావు మాత్రం పొత్తులు లేవని బీఆర్ఎస్ క్యాడర్ మభ్యపెట్టేందుకు మాట్లాడుతున్నారని అన్నారు. పొత్తుల గురించి మాట్లాడటానికి హరీశ్‌రావు ఎవరు? ఆయనకు బీఆర్ఎస్ ఉన్న పాత్ర ఏమిటి? ఆ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేల్లో ఆయన ఒకరు మాత్రమే అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఇద్దరు మాత్రమే లీడర్లని తేల్చారని, హరీశ్‌రావు ఫోటో కూడా రజతోత్సవ సభలో పెట్టలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్ చెప్పకుండా హరీశ్‌రావు ఎందుకు పొత్తులపై ప్రకటనలు చేస్తున్నారని ప్రశ్నించారు.కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పలేని హరీశ్‌రావు.. ముఖ్యమంత్రి పైన నోటికొచ్చినట్లు మాట్లాడొద్దని సూచించారు. రుణమాఫీ చేయలేదని, చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు దొంగ సవాల్ చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామాల వారీగా లెక్కలు ఉన్నాయని, కావాలంటే ఆయనకు ఇస్తామన్నారు. నియోజకవర్గాల వారీగా జాబితా ఇచ్చాం.. ప్రతి ఎమ్మెల్యే దగ్గర ఈ లిస్ట్ ఉందన్నారు. రైతులకు ఎవరు ఏమీ చేశారో హరీశ్‌రావుతో బహిరంగ చర్చకు మేం సిద్ధం.. అని సవాల్ విసిరారు.

ఎవరికైనా ఇలాగే భూములు ఇస్తారా

ఉర్సా భూముల వ్యవహారంపై మంత్రి నారా లోకేశ్‌కు వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ సవాల్ విసిరారు. ఉర్సా భూముల వ్యవహారానికి సంబంధించి ప్రభుత్వం మొత్తం ఫైళ్లను బహిర్గతం చేయడంతో పాటు ఈ అంశంపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఈ అంశంపై లోకేశ్ చేసిన సవాల్‌కు స్పందిస్తూ గుడివాడ అమర్ నాథ్ నిన్న ప్రకటన విడుదల చేశారు. తన సవాల్‌ను స్వీకరించాలని డిమాండ్ చేస్తూ మంత్రి లోకేశ్‌కు పలు ప్రశ్నలను సంధించారు.ఉర్సా కంపెనీకి భూముల కేటాయింపు విషయంపై జీవో విడుదల కాకుండానే లోకేశ్ ఎలా ప్రకటిస్తున్నారని ప్రశ్నించారు. కుంభకోణం బయటపడి దాదాపు 50 రోజులు దాటిన తర్వాత ఇప్పుడు ప్రకటన చేయడం వెనుక ఆంతర్యమేమిటని అడిగారు. దీని వెనుక నడిచిన తతంగం ఏమిటని ప్రశ్నించారు. వారు మూసేయాల్సినవి మూసేశారా.. ఫైళ్లు చింపేసినా, తగులబెట్టినా స్కిల్ స్కామ్ మాదిరిగానే బయటకు వస్తాయి కదా అని అన్నారు. లోకేశ్ 2024 అక్టోబర్ 25న అమెరికా వెళ్లడం, ఆ తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో సదరు కంపెనీ రిజిస్టర్ కావడం, ఏప్రిల్‌లో జరిగిన క్యాబినెట్ భేటీలో ఉర్సాకు భూముల కేటాయింపు ఆమోదం వెనుక అసలు అర్థం ఏమిటి, ఆ కంపెనీపై ఎందుకంత ప్రేమ అని నిలదీశారు.ఉర్సా చేసిన ప్రాజెక్టులు, ఆ కంపెనీ సృష్టించిన టెక్నాలజీని లోకేశ్ చెప్పగలరా అని ప్రశ్నించారు. 5వేల కోట్ల కంపెనీ హైదరాబాద్‌లోని ఓ మిడిల్ క్లాస్ అపార్ట్‌మెంట్‌లో ఉందని, ఒక కుటుంబం ఎంత కరెంటు బిల్లు కడుతుందో అంతే మొత్తంలో ఈ కంపెనీ కడుతోందని, ఇలాంటి కంపెనీకి రూ.3వేల కోట్ల విలువైన భూములను అప్పగించడం ఏ రకంగా సమర్థిస్తారని ప్రశ్నించారు. ఉర్సాకు ఏకంగా రూ.50 కోట్ల విలువ చేసే 60 ఎకరాల భూమిని అప్పనంగా ఇస్తున్నారని, మరి ఎవరికైనా ఇలాగే ఇస్తారా అని ప్రశ్నించారు. విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని చేసిన ఆరోపణలపై మీరెందుకు దర్యాప్తు చేయించడం లేదని ప్రశ్నించారు.

రేషన్ వాహనాల రద్దు.. ప్రజలకు మరో వెన్నుపోటు

తణుకు : రేషన్ వాహనాల రద్దు.. ప్రజలకు చంద్రబాబు పొడిచిన మరో వెన్నుపోటు అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు బాధపడుతుంటేనే చంద్రబాబుకు ఇష్టమని, వారికి ఏది బాగున్నా.. ఆయనకు నచ్చదని, ఆయన కన్నుకుడుతుందని ఎద్దేవా చేశారు. రేషన్ వాహనాల రద్దుతో ప్రజలు చౌక దుకాణాల వద్ద పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురంలో రేషన్ బియ్యం కోసం క్యూలో ఉన్న వృద్ధురాలు ఎండ వేడికి తట్టుకోలేక ప్రాణం కోల్పోయిందని, ఈ పాపం చంద్రబాబుదేనని విమర్శించారు.రేషన్ వాహనాలను తొలగించడం ద్వారా రేషన్ మాఫియాకు సర్కారే తెరలేపిందని, ప్రారంభించిన రోజే విశాఖపట్నంలో 40 బస్తాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేలాది కుటుంబాల ఉపాధిని దెబ్బతీసిందని, వలంటీర్లు, మద్యం దుకాణాల్లో గుమాస్తాలు, రేషన్ వాహనాల డ్రైవర్లను, అసిస్టెంట్‌లను తొలగించిందని విమర్శించారు. రేషన్ వాహనాల రద్దుతో ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పిల్లలను ఎత్తుకుని మహిళలు కొండలు, కోనల్లో నడుచుకుంటూ చౌక దుకాణాల వద్దకు వెళ్లి సరుకులు తెచ్చుకోవడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.పండించిన పంటలకు సరైన ధరలు లేక రైతులు అవస్థలు పడుతున్నారని, రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వ రాక్షస పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్నీ అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచినందుకు నిరసనగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జూన్ 4న వెన్నుపోటు దినం పాటించాలని కారుమూరి కార్యకర్తలను కోరారు. ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి అని గతంలో మంత్రి నారా లోకేశ్ అనేవారని, ఇప్పుడు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను ఆయన పగలగొడతారా..? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సభ్యులు వెలగల సాయిబాబారెడ్డి, జల్లూరి జగుదీష్, మెహర్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా ఎర్రపాలెంలో జరిగిన భూభారతి సదస్సులో పాల్గొని ప్రసంగించారు.రైతుల భూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు భూభారతి చట్టం-2025ను అమలు చేస్తున్నామని అన్నారు. మనుషులకు ఆధార్ నంబర్ లాగా భూములకు భూధార్ నంబర్ అనే ఏకైక గుర్తింపు సంఖ్యను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ భూధార్ నంబర్ ద్వారా భూమి యజమాని, సర్వే నంబర్, విస్తీర్ణం, స్వభావం వంటి వివరాలను సులభంగా, పారదర్శకంగా తెలుసుకోవచ్చని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డులను తారుమారు చేసి, రైతులకు ఇబ్బందులు కలిగించారని ఆయన ఆరోపించారు.

2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ 1గా తెలంగాణ

తెలంగాణ రైజింగ్-2047 నినాదంతో పదేళ్లలో రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్ది, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దేశంలోనే గాక ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే ప్రయత్నంలో ప్రజలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జపాన్‌లోని కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం సీఎం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

అన్ని వ్యవస్థలనూ చక్కదిద్దుతున్నాం..

'రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కట్టు బానిసత్వాన్ని తెలంగాణ సమాజం సహించదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. మేము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఆ వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నాం. ప్రజా ఆలోచనలే ఆచరణగా ముందుకు సాగుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, హెచ్ఆర్‌సీ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం.

ఇందిరా మహిళా శక్తి మిషన్

మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే బాధ్యతను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. బస్సులకు మహిళలను యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఇప్పటికే 150 బస్సులను అందజేశాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత వి ద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాలు అమలు చేస్తున్నాం.

రైతన్న సంక్షేమానికి పెద్దపీట

రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. కేవలం 8 నెలల్లో 25,35,964 మందికి రూ.20,617 కోట్లు మాఫీ చేశాం. వారికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12 వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి%-%2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం.

యువతే మన భవిష్యత్తు..

యువతే మన భవిష్యత్తు అనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే 60 వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10 వేల మందికి పైగా టీచర్లను నియమించాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. అన్నివర్గాల విద్యార్థులు ఒకేదగ్గర ఉండేందుకు వీలుగా తొలిదశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం.

కులగణనతో దేశానికి ఆదర్శంగా..

కులగణన ద్వారా దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టేందుకు సిద్ధమైంది. ఎస్సీ ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించాం.

నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు

ఇళ్లు లేని నిరుపేదలు ఇంటిని నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం ద్వారా రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాదు.. వారు ఆత్మగౌరవంతో జీవించేలా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించాం. తెలంగాణలో 3 కోట్ల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. సంక్షేమ పథకాల చరిత్రలో సన్న బియ్యం ఒక ట్రెండ్ సెట్టర్. తెలంగాణను పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటించి ఇప్పటివరకు రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి. తెలంగాణ రైజింగ్‌లో ఇదొక తొలి మెట్టు.

30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ

మూసీని పునరుజ్జీవింప చేయడంతో పాటు బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవర్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్నాం. హైదరాబాద్ నగర అభివృద్ధి లక్ష్యంగా దాదాపు రూ.18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం. రూ.24 వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం. ప్రభుత్వ ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్'కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం.

దేశ సమగ్రత కోసం రాజకీయాలకు అతీతంగా..

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీలకు ఆతిథ్యం కల్పించాం.

మంగళగిరిలో త్వరలోనే రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీ

కార్యక్రమాలపై ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేశ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి మొదటి విడతగా సుమారు 3 వేల మందికి శాశ్వత పట్టాలు అందజేయడం జరిగింది. రెండో విడతలో 2,500 ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలి. రైల్వే, కాలువ, అటవీ, దేవాదాయ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను తర్వితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మంగళగిరిలో యూ1, ఐ2 జోన్లు, భవన నిర్మాణ అనుమతులు సీఆర్డీయే నుంచి ఎంటీఎంసీకి బదిలీ చేసే అంశంపైనా సమావేశంలో చర్చించారు.

భూగర్భ డ్రైనేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై చర్చ

మంగళగిరి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, స్టోమ్ వాటర్ డ్రైన్స్, తాగునీరు, అండర్ గ్రౌండ్ గ్యాస్, పవర్ ప్రాజెక్టులపైనా సమావేశంలో చర్చించారు. ఆగష్టు నాటికి ఆయా ప్రాజెక్టుల డీపీఆర్ లను పూర్తిచేసి అన్ని పనులు ఒకేసారి ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిధుల సమీకరణపై అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలపై చర్చించారు. డిజైన్స్ ను పకడ్బందీగా తయారుచేయాలని మంత్రి ఆదేశించారు.

పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టండి

మంగళగిరి నియోజకవర్గంలో పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద 37వేల దరఖాస్తులు వచ్చాయని అధికారులు వివరించారు. లబ్ధిదారులకు అవసరమైన రుణ సదుపాయం కోసం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

నవంబర్ లో మంగళగిరి-తెనాలి-నారాకోడూరు రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

నిత్యం రద్దీగా ఉండే మంగళగిరి-తెనాలి-నారాకోడూరు మధ్య రోడ్డు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. జులై 15 నాటికి డీపీఆర్ సిద్ధం అవుతుందని, ఈ ఏడాది నవంబర్ లో పనులు ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి అధికారులు రూపొందించిన వివిధ ప్రణాళికలను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. గుంటూరు-బాపట్ల రహదారి నిర్మాణంపైనా సమావేశంలో చర్చించడం జరిగింది. చినకాకాని ఐటీ పార్క్, మోడల్ స్కూల్ గా నిడమర్రు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, మంగళగిరిలో వీవర్స్ శాల, పార్క్ ల అభివృద్ధి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అంశాలతో పాటు పెనుమాక, మంగళగిరి, దుగ్గిరాలలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం, నియోజకవర్గ వ్యాప్తంగా కమ్యూనిటీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణంపైనా సమావేశంలో చర్చించారు. అండగ్ వాడీ కేంద్రాల నిర్మాణాలను వేగంగా పూర్తిచేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు, గుంటూరు ఇంఛార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, ఏడీసీఎల్ సీఈ ప్రభాకర్, మంగళగిరి సీపీడీసీఎల్ ఏడీఈఈ సురేష్ బాబు, ఆర్ అండ్ బీ సీఈ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఈ ఎమ్.రాజేంద్ర ప్రసాద్, అధికారులు జేవీఆర్ రెడ్డి, భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే ఆ విద్యార్థితో పాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురి అవుతుందన్నారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని కేటీఆర్ సూచించారు.స్థానిక చట్టాలతో పాటు ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్-డల్లాస్ లో చదువుకుంటున్న విద్యార్థులతో కేటీఆర్ మాట్లాడారు. యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అమెరికా పోవాలన్నా, చదువుకోవాలన్నా ఎన్నో వ్యయ, ప్రయాసలకు గురయ్యే వాళ్ళమన్న కేటీఆర్, ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్నాయని, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో ఇండియా పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు.

జగన్‌ను చూసి జాలిపడటం తప్ప ఇంకేం చేయలేం

రఘురామకృష్ణంరాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిలో రఘురామకృష్ణంరాజు పర్యటించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శించిన మాజీ సీఎం వైఎస్ జగన్ రాజకీయంగా ఆత్మహత్యకు పాల్పడ్డారని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఆరోపించారు.రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్య

పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరే విధానాలపై, కడప జిల్లా

సమగ్ర అభివృద్ధి సాధనకై సమరశీల పోరాటాలకు సమయత్వం కావాలి

జమ్మలమడుగు నియోజకవర్గ సిపిఐ మహాసభల్లో గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి పిలుపు

కొండాపురం జూన్ 04 యువతరం న్యూస్: బుధవారం కొండాపురంలో సిపిఐ ఏరియా కార్యదర్శి ఎం వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఐ ఏరియా మహాసభలలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో పాలించే పాలకులెవరైనా కేంద్రంలో బిజెపితో అంటకాగుతూ రాష్ట్ర అభివృద్ధికి అవసరమయిన నిధులు రాబట్టకుండా, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చట్టాల రూపకల్పనలో బేషరతుగా మద్దతు తెలపడాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్నది. ప్రజలను పట్టి పీడిస్తున్న ల్యాండ్, స్యాండ్, మైన్, వైన్ పాలసీలను సమూలంగా మార్పులు చేసి ప్రజలు ఆర్థికంగా చితికిపోకుండా కాపాడాలని డిమాండ్ చేస్తున్నది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డి.ఏ బకాయిలు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ కొనసాగించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాటాలు చేస్తున్నది. అతివృష్టి, అనావృష్టితో అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతను ఆదుకోవాలని, రాయతీలను పునరుద్ధరించి వ్యవసాయరంగాన్ని పరిరక్షించాలని ఉద్యమిస్తున్నది. కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలయిన సూపర్ సిక్స్ అమలు చేయాలని పోరాటం చేస్తున్నది.రాష్ట్ర విభజన సందర్భంగా ఏర్పాటయిన శివారమక్రిష్ణయ్య కమిటీ సిఫారసులు పరిగణలోకి తీసుకుని అభివృద్ధిని వికేంద్రీకరించాలని అన్ని విధాలా దగాపడ్డ, వెనకబడ్డ రాయలసీమలో తెలంగాణా తరహా ఉద్యమం తలెత్తకుండా చేసేందుకు రాయలసీమలో సంస్థల ఏర్పాటులో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. నిత్య కరువులతో తల్లడిల్లుతున్న సీమ గొంతు తడిపేందుకు పెండింగ్లో ఉన్న గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, రాజోలి, వెలిగొండ, జిల్లాలో గండికోట, వామికొండ, సర్వరావయసాగర్, పైడిపాలెం, చిత్రావతి, మైలవరం, బ్రహ్మం సాగర్,ఎస్.ఆర్ 1,2 బుగ్గవంక ప్రాజెక్టులు పూర్తి చేసి పంటకాల్వల నిర్మాణం చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు నిదులు, నికర జలాలు కేటాయించాలని దశలవారిగా ఉద్యమిస్తున్నది. జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజనిక్షేపాలు ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వంద సంవత్సరాలకు సరిపడు ముడిసరుకు అందుబాటులో ఉన్నదని నివేధికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రత్యక్షంగా 25వేల మందికి, పరోక్షంగా 1లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కుఫ్యాక్టరీ స్థాపన పాలక ప్రభుత్వాల ఎన్నికల హామీలుగా మిగిలాయి తప్ప ఆచరణలో నిర్మాణం జరగడం లేదన్నారు.జిల్లా వ్యాప్తంగా ఏపిఐఐసి పేరుతో సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు కల్పించిన దాఖలాలు కన్పించడం లేదు. జిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా గతంలో బాగానడిచిన చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, పేపర్ మిల్ సహకార రంగాలను ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే మూతవేయించాయి. నూతన సరళీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రవేటురంగంలో ఉన్న స్పిన్నింగ్ మిల్లులు, కెమికల్ ఫ్యాక్టరీలు, ఆయిల్ మిల్లులు అనేకం మూతపడ్డాయి తిరిగి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నది. కడప – బెంగులూరు రైల్వే మార్గం పనులు, కడప నగర సుందరీకరణ, బుగ్గవంక బ్యూటిఫికేషన్ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. గండికోట, బ్రహ్మం సాగర్, సిద్దవటం, ఒంటిమిట్ట టూరిజం కారిడార్ పనులు అమలుకు నోచుకోవడం లేదు. రిమ్స్ దగ్గర ఐటి పార్క్, మైలవరం వద్ద అపెరల్ ఫార్క్ ఊసే లేదు. జెయంజె వద్ద మహిళా డైరీ అటకెక్కించబడింది. యూనివర్సిటీ అభివృద్ధికి, సి.పి బ్రౌన్ లైబ్రరీకి నిధుల కేటాయింపులో తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులో లేదు. జిల్లాలో రోడ్లన్నీ ధ్వంసమై రాక,పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కడప- తిరుపతి హైవే పనులు, కృష్ణపట్టం ఓబులవారిపల్లె మద్య రైల్వే కనెక్టివిటీ ఊసే లేదు. అర్ధాంతరంగా ఆగిపోయిన పనులు పూర్తి చేయాలని పోరాటాలు చేస్తున్నది.జిల్లాలో విలువైన ప్రభుత్వ వంక, వాగు, చెరువు, రస్తా, అసైన్డ్, దేవాదాయ, భూధాన, ఈనాం, పక్స్ భూములు అన్యాక్రాంత మవుతున్నాయి. డికెటి మాఫియా ఆక్రమించి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఎన్నికలముందు అర్హులైన పేదలకు ఇండ్లు, ఇంటి స్థలం, రేషన్

కార్డుతో పాటు రేషన్ కార్డు, పెన్షన్ 24గంటలూ త్రాగునీరు అందిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఆచరణలో అమలు చేయడం లేదు. విధిలేక పేదలు జానెడు జాగా, రెండెకరాల భూమిలో దశాబ్దాల తరబడి అనుభవంలో ఉన్నా వారిని క్రమబద్ధీకరించడానికి అధికారులు నిరకరిస్తూ అక్రమార్కుల కొమ్ము కాస్తున్నారు. నిషేధిత భూముల జాబితానుండి 22ఏ ను సవరిస్తూ పేదలకు భూములను శాశ్వతంగా దూరం చేసే కుట్రలను బట్టబయలు చేసింది. అర్హులైన పేదలకు పట్టణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటిస్థలం, ఇంటి నిర్మాణానికి 5లక్షలు, 2 ఎకరాల సాగుభూమి పంపిణీ చేయాలని దశలవారి పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. మహాసభలో ఎంవి. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. మహాసభలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రామయ్య, సుబ్రహ్మణ్యం, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల, ఎస్ చాంద్బాషా, కొండాపురం మండల సిపిఐ కార్యదర్శి ఎం మనోహర్ బాబు, చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు సిరివెళ్ల లక్ష్మీనారాయణ, మైలవరం మండల కార్యదర్శి కృష్ణ సహాయ కార్యదర్శి వెంకటరమణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై వి. సుదర్శన్ రెడ్డి, కొండాపురం మండల ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు సుబ్బారావు, వెంకటరమణ, రాంబాబు, బి ఎం షరీఫ్, తదితరులు పాల్గొన్నారు అనంతరం నియోజక వర్గ కౌన్సిల్ 31 మందితో ఏర్పాటు చేసుకొని నూతన కార్యదర్శిగా మిడుతూరి ప్రసాదు, కోశాధికారిగా ముచ్చుమర్రి మనోహర్ బాబు ఎన్నికయ్యారు.

జెజెఈ అడ్వాన్స్ 2025 ఫలితాలల్లో నారాయణ,

శ్రీ చైతన్య మోసపూరిత ప్రకటనల పై చర్యలు తీసుకోవాలి

తప్పుడు ప్రకటనలతో విద్యార్థుల తల్లిదండ్రులను దగా చేస్తున్న

మంత్రి నారాయణను మంత్రివర్గం నుండి తొలగించాలి

విద్యావ్యవస్థలో నీచ సంస్కృతిని పెంచుతున్న శ్రీ చైతన్య

నారాయణ విద్యా సంస్థలను బహిష్కరించాలి

చైతన్య, నారాయణ విద్యాసంస్థలు డొల్లతనం

ఒకే ఫలితాలను రెండు విద్యాసంస్థలు

ఎలా ప్రకటించుకుంటాయి...?

ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్

కడప ప్రతినిధి జూన్ 04 యువతరం న్యూస్: జెజెఈ అడ్వాన్స్ 2025 ఫలితలాల్లో జాతీయ స్థాయిలో మజీద్ హుస్సేన్(హ. న. 251134112) 3 వ ర్యాంకు, అక్షంట్(హ. న. 254065055) అనే విద్యార్థి కి 6 వ ర్యాంకు రాగ నారాయణ, శ్రీ చైతన్య మోసపురితంగా మంగళవారం నాడు పత్రిక ప్రకటనాలల్లో మొదటి పేజీలల్లోనే ఇద్దరు విద్యార్థులను తమ కళాశాలల్లో చదివినట్లుగా వేయించుకోవడం నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల నీచ సంస్కృతి బయట పడిందని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ తెలిపారుఆర్ఎస్ఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యనే వ్యాపారంగా, ఎలాంటి నైతికత లేకుండా, తమ విద్యా వ్యాపారం కోసం అడ్డ దారులు వెళున్నరన్నారు... రాష్ట్రం ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ప్రభుత్వమే దోషిగా నిలబడాల్సి వస్తుందని అన్నారు ఎందుకంటె నారాయణ విద్యాసంస్థల అధిపతే మంత్రిగా వున్నారు కాబట్టి, ప్రజలల్లోకి దీని పై విస్తృతంగా చర్చ పెడతామని, తల్లిదండ్రులు గమనించి నీచ సంస్కృతిని నేర్పుతున్న శ్రీ చైతన్య నారాయణ విద్యా సంస్థలను బహిష్కరించాలని పిలుపునిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం కైపు రామాంజనేయులు, ఆర్ఎస్ఎఫ్ నాయకులు శివ, నరసింహ, ఎం,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడిన సింగల్ విండోలను వదిలేది లేదు

ప్రతి సింగల్ విండో పరిధిలో అప్పట్లో సుమారు

50 నుండి 60 కోట్ల రూపాయలు అవినీతి?

దోచుకున్న వాడికి దోచుకున్నంత

దశాబ్ద కాలంగా విచారణ నివేదిక

ఎందుకు బయటికి రావడం లేదు?

అప్పట్లో రైతుల ఆందోళన

రుణం తీసుకోకుండానే పలువురు రైతులకు నోటీసులు

డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

సింగల్ విండోల అవినీతిని బట్టబయలు చేస్తారా ?

బద్వేలు ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: ఉమ్మడి కడప జిల్లాలో అవినీతికి పాల్పడిన సింగల్ విండోలను ఎలాంటి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తేల్చి చెప్పారు ఇటీవల బద్వేల్ లో జరిగిన ఒక బహిరంగ సమావేశంలో ఈ విషయాన్ని సూర్యనారాయణ రెడ్డి కరాకండిగా చెప్పడం జరిగింది ఈనెల ఏడవ తేదీ సూర్యనారాయణ రెడ్డి డీసీసీబీ చైర్మన్గా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు అందుకు తగిన ఏర్పాట్లు అధికార యంత్రాంగం ఇప్పటికే చేపట్టింది సూర్య నారాయణరెడ్డి బాధ్యతలు చేపట్టుతునందున సింగల్ విండోల పరిధిలో ఉండే రైతులను ఏమార్చి అప్పటి సింగల్విండోల చైర్మన్లు భారీ అవినీతికి పాల్పడ్డారు కొన్ని కోట్ల రూపాయలు అప్పటి చైర్మన్లు దోచుకున్నారు బద్వేల్ నియోజకవర్గం చెన్నంపల్లి బ్రాహ్మణపల్లి పోరుమామిళ్ల కాశి నాయన కలసపాడు బ్రహ్మంగారిమఠం మండలంలో సోమిరెడ్డిపల్లి తదితర సింగల్ విండోలలో భారీ అవినీతి జరిగింది ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం చెన్నంపల్లి బ్రాహ్మణపల్లి సోమిరెడ్డిపల్లి పోరుమామిళ్ల సింగల్ విండోలలో జరిగిన అవినీతిపై అధికారులు విచారణ చేశారు ఇది జరిగి దాదాపు దశాబ్దం గడిచింది కానీ అధికారులు విచారణ విషయాలు బయట పెట్టలేదు ఇప్పటికీ విచారణ విషయాలు బయట పెట్టరా? అనే విషయం స్పష్టం కావడం లేదు ఈ విషయంలో బలమైన రాజకీయ కారణాలు లేకపోలేదు పలు సింగల్ విండో పరిధిలో 50 నుండి 60 కోట్ల రూపాయలు వరకు అవినీతి జరిగింది సింగల్ విండో పరిధిలోని రైతులు ఎలాంటి రుణం తీశుకోకుండానే అప్పు తీసుకున్నట్లు పలువురు రైతులకు బ్యాంక్ అధికారులు నోటీసులు పంపారు అప్పట్లో ఈ విషయం అలజడికి కారణమైంది ఇప్పుడు కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తున్న

డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి సింగల్ విండోల అవినీతినిబయట పెట్టడం సాధ్యమేనా? అని బాధిత రైతాంగం ఎంతో ఆశగా ఎదురుచూస్తుంది.

సి ఎస్ ఐ చర్చి విరామ బైబిల్ పాఠశాల శిక్షణ కార్యక్రమంలో

గెలుపొందిన పిల్లలకు,యవనస్తులకు బహుమతులు ప్రధానం





సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు

పాములపాడు జూన్ 4 యువతరం న్యూస్: పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో సిఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విరామ బైబిల్ పాఠశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు పాల్గొని, పిల్లలకు మరియు యవ్వనస్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరడగానికి ముఖ్య కారణం అయిన వేంపెంట సి ఎస్ ఐ పాస్టర్ దాసరి సురేష్ బాబు ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వేంపెంట,గుంతకందాల, బానకచర్ల, వెంకటాపురం ,తదితర గ్రామాల పిల్లలు మరియు యవ్వనస్థులు పాల్గొనడం జరిగింది. ఇలాంటి మంచి కార్యక్రమాలకు మా యొక్క సహకారం మీకు ఎల్లపుడు ఉంటుంది అని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు సంఘానికి తెలియజేశారు. అనంతరం చర్చి పాస్టర్, సంఘ పెద్దలు, యవ్వనస్థులు అంతర్జాతీయ సమాజ సేవకుడు %డ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ని శాలువ కప్పి, మెడలో పూలమాలవేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్స్,సంఘ పెద్దలు,మరియు బోనపల్లె సత్యరాజు,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ) ఆల్ఫ్రెడ్,రాజేష్,బోనపల్లె వినయ్,చిన్న హుస్సనయ్య, స్వాములు,రమేష్,యోసేపు,తదితరులు పాల్గొనడం జరిగింది.

ప్రభుత్వ వసతి గృహాలలో ఏ.సి.యం పిచికారి

సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

తొండూరు జూన్ 04 యువతరం న్యూస్: మలేరియా నివారణ మాసోత్సవాలను పురస్కరించుకొని, జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు పులివెందుల సబ్ యూనిట్ పరిధిలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల నివారణ చర్యల్లో భాగంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో తొండూరు లోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల వసతి గృహం లో ఏ.సి.యం పిచికారీ కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమాన్ని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. హాస్టల్ పరిసరాల్లో దోమలను అరికట్టడానికి, విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పిచికారీ చేపట్టారు.సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ, "విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రతి ప్రభుత్వ వసతి గృహంలో పిచికారీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు ఇది ఒక ముఖ్యమైన చర్య," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సతీష్, హాస్టల్ ప్రిన్సిపాల్ ఉషా రాణి, ఆరోగ్య కార్యకర్త సుజాత మరియు ఆశా కార్యకర్త కుమారి పాల్గొన్నారు.

టీచర్ల బదిలీలను మ్యాన్యువల్ కౌన్సిలింగ్ విధానంలో నిర్వహించాలి

ఎపిటిఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి

ప్రొద్దుటూరు జూన్ 04 యువతరం న్యూస్: రాష్ట్రంలోని సెకండరి గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలను మ్యాన్యువల్ కౌన్సిలింగ్ విధానంలో నిర్వహించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. శ్యాంసుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు స్థానికంగా కోర్టు ఎదురుగా నున్న ఎపిటిఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షుడు శ్యామసుందర్ రెడ్డి మాట్లాడుతూ.... ఉపాధ్యాయసంఘాల ఐక్యవేదికకు ఇచ్చిన హామీ మేరకు సెకండరీ గ్రేడ్ టీచర్లకు మ్యాన్యువల్ విధానంలో కౌన్సిలింగ్ నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. టీచర్ల బదిలీలకు సంబందించి ప్రొవిజినల్ సీనియార్టీ లిస్టులను సకాలంలో వెబ్ సైట్ నందు పొందు పరచకుండా ,అభ్యంతరాలను పరిష్కరించకుండా ,సాంకేతిక సమస్యల ను పూర్తి స్థాయిలో పరిష్కరించకుండా హడావిడిగా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలను నిర్వహించడం వల్ల టీచర్లలో గందరగోళ వాతావరణం నెలకొందన్నారు. స్కూల్ అసిస్టెంట్ల బదిలీలకు ఆప్షన్ పెట్టుకోనే సమయాన్ని రెండు రోజులు పొడిగించాలన్నారు. ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సెకండరి గ్రేడ్ టీచర్లకు పదోన్నతులను కల్పించకుండా స్కూల్ అసిస్టెంట్లతోనే సర్దుబాటు చేయడం వల్ల సెకండరి గ్రేడ్ టీచర్లకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. సీనియార్టీ లిస్టులను ప్రకటించడం,అభ్యంతరాలను పరిష్కరించిన తరువాతనే మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ప్రభుత్వ అసంబద్ధ విధానాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సబ్జెక్టు టీచర్లను మిగులుగా చూపించారన్నారు. 12వ పీఆర్సీ కమీషన్ ను వెంటనే నియమించాలన్నారు. పెండింగ్ లో వున్న మూడు విడతల డిఏ లను వెంటనే ప్రకటించాలన్నారు. ముఖ్యమంత్రి ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు 30 శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు. మెరుగైన ఫిట్ మెంట్ తో పిఆర్సీని ప్రకటించాలన్నారు. 11వ పిఆర్సీ బకాయిలను,కరువుబత్యం బకాయిలను , సరెండర్ లీవు బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు .ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జిల్లాకౌన్సిలర్లు సుబ్బయ్య,రమణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకుడు గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం

ప్రజలకు హామీలిచ్చి వాటిని గాలికొదిలేసి - చంద్రబాబు చేసిన మోసాలు,

అరాచకాలు, అన్యాయాలపై వైఎస్ఆర్ సీపీ నిరసన కార్యక్రమం ర్యాలీ



ఎర్రగుంట్ల జూన్ 04 యువతరం న్యూస్: కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు, సూపర్ – 6 పథకాలు ఇస్తానని ప్రజల్ని నమ్మించి అధికారం లోకి వచ్చి ఏడాది అవుతున్న ఒక్క పథకం కూడా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి పాలనను నిలదీస్తూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నేడు (04.06.2025) బుధవారం జమ్మలమడుగు మాజీ శాసనసభ్యులు డాక్టర్ మూలె.సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో కలిసి యర్రగుంట్ల పట్టణంలో వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నుండి మున్సిపాలిటీ ఆఫీస్ వరకు వెన్నుపోటు దినోత్సవ నిరసన ర్యాలీ నిర్వహించారు. తదనంతరం ప్రెస్ మీట్ సమావేశంలో కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను, అబద్ధపు హామీలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె. సుధీర్ రెడ్డి ప్రశ్నించారు.

బద్వేల్ లో వైసిపి వెన్నుపోటు నిరసన



బద్వేలు ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ జిల్లా బద్వేలు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ , రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వెన్నుపోటు దినం కార్యక్రమం. నిర్వహించారు.బద్వేలు నియోజకవర్గ పరిధి లోని అన్ని ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చిన వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.కూటమి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేసిన వైస్సార్సీపీ నాయకులుబద్వేలు పట్టణం ఎన్జీవో కాలనీ వద్ద మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి అనంతరం ఈ ర్యాలీ బయలుదేరి... ఆర్టీసీ బస్టాండ్, నాలుగు రోడ్ల కూడలి, ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకున్నారు.అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఆర్డీవో కార్యాలయం లో ఏవో, తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

అన్ని దానంలోకెల్లా అన్నదానం గొప్ప

వృద్ధులకు అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

బుక్కరాయసముద్రం జూన్ 04 యువతరం న్యూస్: ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ అన్ని దానంలో కెల్లా అన్నదనం గొప్ప అంటూ బుక్కరాయసముద్రం మండలంలో ని సాయిబాబా గుడి దగ్గర వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది . ఎంతోమందికి ఆకలి బాధ తీర్చుటకు ఒక పూట అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబుల్ పతి, ఎస్ ఎస్ వి ఎర్రి స్వామి, సురేష్,మునీంద్ర, బాలు, మునిరాజ్, వంశీ,మధు, పాల్గొనడం జరిగింది.

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ఓర్చుకోలేకపోతున్నాడు

జగన్ నేరస్తులు హంతకుల పక్షమే తప్ప, ప్రజల పక్షం కాదు

కర్నూలు ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: విధ్వంసకారుడిని తరిమికొట్టి విజనరీకి స్వాగతం చెప్పిన సుదినం జూన్-4 రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని జగన్ ఓర్చుకోలేక పోతున్నాడు. జగన్ ఎప్పుడూ నేరస్తులు, హంతకుల పక్షమే తప్ప, ప్రజల పక్షం కాదు. ఓటమిని జీర్ణించుకోలేక కుల, మత విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్. వైసీపీ ఉడత ఊపులకు భయపడేవారు ఇక్కడ ఎవ్వరూ లేరు.కర్నూలు జూన్ 4 నిత్యభాను న్యూస్ :రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్ రెడ్డి, వైసీపీ పార్టీ మాత్రమేనని కూడా చైర్మన్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు నిన్న వారి నివాసం నందు పత్రికల వారితో మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, విధ్వంసకారుడు జగన్మోహన్ రెడ్డికి సెలవు చెప్పి, విజనరీకి ఈ రాష్ట్ర ప్రజలు స్వాగతం పలికిన సుదినం జూన్-4 అని అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. రాజధానిని నిర్వీర్యం చేశారు. పోలవరాన్ని గోదావరిలో ముంచారు. పారిశ్రామికవేత్తలను బెదిరించి రాష్ట్రం నుండి తరిమేశారు. విధ్వంసం నుండి వికాసం వైపు చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు నడపడాన్ని జీర్ణించుకోలేక జగన్మోహన్ రెడ్డి, వైసీపీ విషం కక్కుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా శవం ఉంటే, రౌడీషీటర్లు, సంఘవిద్రోహ శక్తులు జైలుకు వెళితే తప్ప ఏపీకి రానటువంటి జగన్ నేడు వెన్నుపోటు గురించి మాట్లాడుతున్నాడు. ప్రజలకు అన్యాయం జరిగితే ప్రజల కోసం ఉద్యమాలు చేయడం సహజం. ప్రజాపోరాటాలు చేసేవారు ఇచ్చే పిలుపు కూడా ఒక స్థాయిలో ఉంటుంది. కానీ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని, నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసే విధంగా వెన్నుపోటు దినోత్సవంగా పిలుపునివ్వడం జగన్ రాక్షస, సైకో, నేరపూరిత మనస్తత్వానికి నిదర్శనం. రాష్ట్ర ప్రజలకు రాజధాని ఏదో చెప్పుకోలేని స్థితిని తెచ్చిన జగన్మోహన్ రెడ్డికి నోరు తెరిచే అర్హత ఉందా? తన ఐదేళ్ల పాలనలో తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాని జగన్మోహన్ రెడ్డి, రాష్ట్రంలో గుంతలు పడిన రోడ్డును కనీసం పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నా పట్టనట్టు వ్యవహరించాడని అన్నారు. వాస్తవంగా జగన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు ఉందని. ఆయన తాత కాలం నుంచే ఇలాంటివి ఆకుటుంబానికి అలవాటన్నారు. కాంగ్రెస్ ని అడ్డం పెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడన్నారు. బాబాయ్ కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారన్నారు. మద్యపాన నిషేధం. మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది మీరు కాదా అంటూ నిలదీశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు టౌన్ జూన్ 4 యువతరం న్యూస్: కర్నూలు నగరంలోని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, కళాశాలలపైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర ఉపాధ్యక్షులు ఆర్యన్ సహాయ కార్యదర్శి ఆదిత్య , పృథ్వి మాట్లాడుతూ, నగరంలోని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లి తండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎంసెట్, నీట్, జెఈఈలకు అనుమతి లేకున్నా ఐసీలు, ఓలంపియాడ్, సీబీఎస్ఇ ఇ అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. ఆటస్థలం లేకుండా, సరైన విద్యా అర్హత లేని వారితో విద్యను బోధిస్తున్న కళాశాలలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలను గుర్తించి కళాశాల గుర్తింపు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రుత్విక్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక వ్యాధితో మహిళ ఆత్మహత్య

బండి ఆత్మకూరు జూన్ 4 యువతరం న్యూస్: మండలంలోని పార్నపల్లి గ్రామానికి చెందిన కైప వరలక్ష్మి(45) భర్త శంకర్ రెడ్డి అను మహిళ గతంలో కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ గత 15 సంవత్సరములుగా మానసిక వ్యాధి ఉండడంతో ఉపాధ్యాయ వృత్తిని విరమించుకొని మానసిక వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్ ఉరి వేసుకొని మరణించినట్లు వరలక్ష్మి తల్లి పబ్బతి లక్ష్మి దేవి తండ్రి పబ్బతి రామిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై జగన్మోహన్ రెడ్డి తెలియజేశారు.

కర్నూల్ లో వెన్నుపోటు ధర్నా.

ప్రజలను మోసం చేసిన టిడిపి ప్రభుత్వం

కర్నూలు ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: బుధవారం హఫీజ్ ఖాన్ భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలతో కలిసి కర్నూలులో జరిగిన వెనుపొటు ధర్నాలో పాల్గొని, ప్రజలను మోసం చేసిన టిడిపి ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి వర్గం ు మహిళలు, రైతులు, నిరుద్యోగ యువత, బడుగు బలహీన వర్గాలు ు ఈ ప్రభుత్వ పాలన వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వాడుకున్న తరువాత మరిచిపోయి, ప్రజల విశ్వాసాన్ని ద్రోహించారు .వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే కాకుండా, సామాజిక సాధికారత, మంచి పాలన, రాష్ట్ర అభివృద్ధిను ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు నడిపింది. ప్రజల అభ్యున్నతికి, సమానత్వానికి, సంక్షేమానికి పునాది వేసిన మన ప్రభుత్వం తరహా పాలనను ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టింది.ప్రజల హక్కులు, గౌరవం, భవిష్యత్తును కాపాడేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున కార్యకర్తలు, అభిమానులతో కలిసి మేము నిరంతరం పోరాటం కొనసాగిస్తాం.

భీమిలి ఇండోర్ స్టేడియం అభివృద్ధి కృషి చేస్తా

భీమిలి ప్రజలు బాధ్యత తీసుకోవాలి

భీమిలి నీడీ వెల్ఫేర్ సభ్యులతో గంటా

ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: భీమిలిలో క్రీడల అభివృద్ధే లక్ష్యంగా గంటా శ్రీనివాసరావు గతంలో భీమిలిలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయడం జరిగిందని. ఆ తరువాత దాని నిర్వహణ మీద దృష్టి సారించక పోవడంతో సమస్యలు పేరుకు పోవడం జరిగింది, క్రీడా ప్రాంగణానికి ఉండాల్సిన కనీస వసతులు కూడా కల్పించక పోవడంతో క్రీడాకారులు ఈ స్టేడియం ఉపయోగించుకునే పరిస్థితి లేదనిస్టేడియం చుట్టూ వీధి దీపాలు లేకపోవడంతో పాటు రాత్రి పూట కాపలాదారు కూడా లేకపోవడంతో తాగుబోతులకు అడ్డాగా మారిందని, రాత్రిపూట మద్యం తాగేసి, ఆ సీసాలను ఇక్కడే బద్దలు కొట్టేసి పడేయడం లాంటివి జరుగుతున్నాయనివుడెన్ కోర్టు అందుబాటులోకి తెస్తే క్రీడాకారులకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, ఆయన తనయుడు గంటా రవితేజ దృష్టికి తీసుకువెళ్లారు.ఇక్కడ సుమారు నలభై మంది పిల్లలు షటిల్ బ్యాడ్మింటన్ శిక్షణ తీసుకుంటుండగా, ఈ సంవత్సరం జాతీయ స్థాయి పోటీలకు ఎనిమిది మంది ఎన్నికయ్యారని. సరైన వసతులు కల్పిస్తే మరింత మంది శిక్షణకు వచ్చే అవకాశం ఉందని గంటా శ్రీనివాసరావుకు వివరించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ఇప్పటికే 2.5 కోట్ల రూపాయలు స్టేడియం అభివృద్ధికి మంజూరై ఉందని భీమిలి ప్రజలు స్టేడియం నిర్వహణ బాధ్యత తీసుకోవాలని, ఇండోర్ స్టేడియంలో మెరుగైన వసతులు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీడీ వెల్ఫేర్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాసరావు, సభ్యులు ముసునూరి సూర్య శ్రీనివాస్, కాళ్ళ సన్నీ, రాజేటి బసవ కృష్ణమూర్తి, కోచ్ ఫాల్గుణ, ఎద్దు ప్రతాప్, బైపిల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సిసిఆర్సి కార్డులను కౌలు రైతులకు పంపిణీ చేయండి

నిత్యవసర సరుకులు చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయండి

65 సం.లు పైబడిన వారి ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు పంపిణీ

పిజిఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించండి

నీటి పన్ను వసూలుకు చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో జూన్ 04 యువతరం న్యూస్: జిల్లాలోని అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ప్రభుత్వ చౌక దుకాణాల నిత్యవసర సరుకుల పంపిణీ, పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజా అభిప్రాయం), సిసిఆర్సి కార్డులు, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై తహశీల్దార్లు, ఆర్డిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఏఓ రవికుమార్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులను పంపిణీ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. సిసిఆర్సి కార్డుల పంపిణీకి సంబంధించి ఇప్పటి వరకు కేవలం 1606 సిసిఆర్సి కార్డులను మాత్రమే పంపిణీ చేశారన్నారు. పగిడ్యాల, పాణ్యం మండలాల్లో తక్కువ శాతం పంపిణీ చేయడం జరిగిందని... ప్రభుత్వం నిర్దేశించిన 30 వేల సిసిఆర్సి కార్డుల లక్ష్యాన్ని జూన్, జూలై మాసపు చివరిలోగా పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల నుండి ప్రభుత్వ చౌక దుకాణాల నుండే నిత్యవసర సరుకుల పంపిణీని తాసిల్దార్ లు పరిశీలించాలన్నారు. ప్రభుత్వ చౌక దుకాణాల డీలర్లు ప్రతి ఎఫ్పి షాపు వద్ద దుకాణం నెంబరు, సమయ వేళలు పేర్కొంటూ ఉన్న బోర్డులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సరకుల నిల్వల వివరాలతో పాటు సరకుల వివరాలను కూడా బోర్డులో వ్రాసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ చౌక దుకాణాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తహశీల్దార్లను డీలర్లతో సమావేశం నిర్వహించుకొని వారికి అవగాహన కల్పించాలన్నారు. ఉ.8 గంటల నుండి మ.12 గంటల వరకు సా.4 గం.ల నుండి 8 గం.ల వరకు రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడంతోపాటు మ.12 నుండి సా.4 గం.ల వరకు 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యవసర వస్తువులు డీలర్లు పంపిణీ చేసేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు.పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజాభిప్రాయం)కు సంబంధించి ప్రభుత్వ పథకాల పట్ల ప్రజాభిప్రాయాలను మెరుగు పరచాలని కలెక్టర్ సూచించారు. దీపం పథకం క్రింద లబ్ధిదారులకు అందజేసే ఉచిత గ్యాస్ సిలిండర్లకు రసీదులో ఉన్న ధర కంటే ఎక్కువ ధరను గ్యాస్ డెలివరీ బాయ్స్ తీసుకోవడం జరుగుతుందని వాటి వల్ల ప్రజల నుండి మిశ్రమ స్పందన వస్తుందని అందుకు అధిక ధరలు వసూలు చేయకుండా ఉండేలా వాటిపై దృష్టి సారించాలని సంబంధిత గ్యాస్ డెలివరీ ఏజెన్సీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని తహశీల్దార్లు, ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో పరిష్కరించడంతో పాటు రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సరైన ఎండార్స్మెంట్ ఇచ్చేలా చూడాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఆడిట్ కేసులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నీటి పన్ను వసూలుకు సంబంధించి రైతుల వివరాలను అప్డేట్ చేయడం జరిగిందని, రైతులు నీటి పన్నులు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. సదరు నగదు ద్వారానే కెనాల్స్ నిర్వహణ పనులు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు.

శిరివెళ్ల మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగుల కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

శిరివెళ్ల జూన్ 04 యువతరం న్యూస్: 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రభుత్వ చౌక దుకాణ డీలర్లను ఆదేశించారు. బుధవారం శిరివెళ్ల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ చౌక దుకాణం, తాసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.శిరివెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేస్తూ స్టాక్ మేరకు నిల్వలను పరిశీలిస్తూ ఇప్పుడు వరకు ఎంత పంపిణీ చేశారు? ఇంకా పంపిణీ చేయాల్సిన సరకు వివరాలను స్టాక్ రిజిస్టర్ లో పరిశీలించారు. ప్రతి ప్రభుత్వ చౌక దుకాణం వద్ద సమయ వేళలు పేర్కొంటూ అందరికీ కనపడేలా బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యావసర వస్తువులు పంపిణీ చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీలర్లను కలెక్టర్ ఆదేశించారు. కార్డుదారులకు నిత్యావసర వస్తువులను పారదర్శకంగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు.తొలుత కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేస్తూ కాలం చెల్లిన మందులను పంపిణీ చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. నెలలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రతతా చర్యలు పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్లు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో వుండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు తీసుకోవాల్సిందిగా తాసిల్దారును కలెక్టర్ ఆదేశించారు. మార్గమధ్యంలో గ్యాస్ డెలివరీ చేసే బాయ్ నుండి బిల్లులను పరిశీలిస్తూ గ్యాస్ ధర కంటే అధికంగా వసూలు చేయడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ మరోసారి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. రేషన్ దుకాణాలు, గ్యాస్ ఏజెన్సీలను తాసిల్దారులు తనిఖీలు చేస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకి

పీడ విరగడై..సుపరిపాలన మొదలై ఏడాది

బుక్కరాయసముద్రం జూన్ 04 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ పిలుపు మేరకు జనసేన పార్టీ ఇంచార్జి సాకే మురళీకృష్ణగారి ఆధ్వర్యంలో శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని పెద్దమ్మ తల్లి గుడి ఆవరణంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు వీర మహిళలతో స్థానిక ఆడపడుచులతో కలిసి రాష్ట్రానికి పట్టిన వైకాపా పీడ విరగడై సుపరిపాలన మొదలై సంవత్సరం అయిన సందర్భంగా సంక్రాంతి పండుగ ప్రతిబింబించేలా రంగవల్లులు ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రజలకు స్థిరమైన రాజధాని లేకుండా చేశాడు ప్రస్తుతం స్థిరమైన రాజధానితో రాష్ట్రం అభివృద్ధిలో కొత్తపుంతలు తొక్కుతుంది.ఎన్డీఏ సారధ్యంలో రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమయ్యి ఏడాది ఔతుంది.ప్రస్తుతం రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సంమపాలనలో జరుగుతుంది.రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేని జగన్ రెడ్డి తన రాజకీయ ప్రయోజనం కోసం కుల మతాల మధ్య చిచ్చులు పెడుతూ రౌడీ షీటర్లు గంజాయి బ్యాచ్ లను పరామర్శించడానికి వెళ్తున్నాడు.కేంద్రంలో నరేంద్ర మోదీ సహకారంతో అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన మంత్రిత్వ శాఖలు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ,గ్రామీణ నీటి సరఫరా, సైన్స్ అండ్ టెక్నాలజీ ,అటవీ శాఖలలో మునుపెన్నడూ లేనంతగా అభివృద్ధి చేస్తున్నారు... ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, శింగనమల నియోజకవర్గం ఇంచార్జి సాకే మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి చొప్పా చంద్రశేఖర్,జిల్లా సంయుక్త కార్యదర్శులు విజయలక్ష్మి, పురుషోత్తం రెడ్డి, నియోజకవర్గ నాయకులకు సాకే మునీంద్ర, బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు గంద్రగొడ్డలి ఎర్రిస్వామి, సుమన్, మండల నాయకులు తాహిర్,అశోక్,నరేష్ ,విశ్వనాథ్, కమల్, శింగనమల మండల ఉపాధ్యాక్షులు సాయి, శంకర్,తధితరులు పాల్గొన్నారు .

వెన్నుపోటు దినం - సూపర్ సక్సెస్

పులివెందుల జూన్ 04 యువతరం న్యూస్: పులివెందుల నియోజకవర్గంలో వైఎస్సార్ జిల్లా జిల్లా ఎంపీ వైఎస్.అవినాష్ రెడ్డి ఆధ్వర్యం లో చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమం సూపర్ సక్సెస్ అయింది.నియోజకవర్గం అన్ని మండలాలు నుండి వేలాదిగా వైసీపీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛంధంగా తరలివచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన హామీలు అమలు చెయ్యకపోవడం పై కూటమి ప్రభుత్వం కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వైఎస్.అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ మరో 143 హామీలని గాలికొదిలేసి ప్రజలని వంచించడం సరికాదన్నారు. చంద్రబాబు కి సత్యదూర హామీ లు ఇవ్వడం అలవాటే అన్నారు. అమరావతి పేరుతో కోట్లు కొల్లగొట్టడం కోసం ప్రతి వారం అప్పులు చేయడం తప్ప ఎక్కడా కూడా ప్రజలపై కూటమి ప్రభుత్వానికి ప్రేమ లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన సూపర్ 6 హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. తల్లికి వందనం, రైతు భరోసా, ఉచిత బస్, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇలా ఎన్నో పధకాలను గాలికి వదలి ఏమి పట్టనట్టు చంద్రబాబు, లోకేష్, దత్తపుత్రుడు ముగ్గురు తలా ఒక హెలికాప్టర్, ఛాపర్ ఫ్లైట్లు వేసుకొని గాల్లో షికార్లు కొడుతున్నారు అని ఎద్దేవా చేశారు. అనంతరం ఎస్ వి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అప్పుల మీద అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రజల మీద మోయలేని భారం వేస్తున్నారు అని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలకు లేని పోనీ మాటలు చెప్తూ ఖజానా ఖాళీ అయింది అని, అప్పు పుట్టడం లేదు అని పనికిరాని మాటలు చెప్తూ నిత్యం జగన్మోహన్ రెడ్డి నామస్మరణ చేస్తూ కాలం ఎల్లదిస్తున్నారని, అలాగే చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోతే 420 కేస్ పెట్టాలని తెలిపారు. కడప కోప్పర్తి సెజ్ ను ఎదో పేరుతో దానిని అమరావతి కి తరలించడం పెద్ద నేరమని తెలిపారు. తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లు, ఎంపీపీ లు ఎంపిటీసి లు, సర్పంచ్ లు అన్ని అనుభంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మేనిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధమా?

వైసీపీకి భీమిలి శాసనసభ్యులు గంటా సవాల్

ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: మేనిఫెస్టో హామీల అమలుపై జర్నలిస్టుల సమక్షంలో చర్చకు సిద్ధమా అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వైసీపీకి సవాల్ విసిరారు. ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని.. హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచించిన జగన్మోహన్ రెడ్డి తప్పుపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 2019 మేనిఫెస్టోలో చెప్పిన మద్య నిషేధం, ప్రతి ఏటా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ వంటి అనేక హామీలు అమలు చేయకుండా అయిదేళ్లు గడిపేశారని, 2024 లో 11 సీట్లకు పరిమితం చేస్తూ ఇచ్చిన ఫలితంతో జగన్ మైండ్ బ్లాంక్ అయ్యి ప్రజల తీర్పు సైతం అపహాస్యం చేసేలా దిగజారి మాట్లాడుతున్నారని అన్నారు. బ్లాంక్ అయిన మైండ్ ను సెట్ చేసుకుని జనం మధ్యలోకి వచ్చేలా చేయాలని దేవుడిని కోరుకుంటున్నానని చెప్పారు. బాధ్యత గల రాజకీయ పార్టీగా ప్రజాతీర్పును విశ్లేషించుకుని పొరపాట్లు సరిదిద్దుకోవాలని సలహా ఇచ్చారు. తల్లి, చెల్లి పట్ల వ్యవహరిస్తున్న తీరుతోనే జగన్ జపించే నైతిక విలువల విలువెంతో ప్రజలకు తెలిసిందన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా కుమారుడి వైఖరిని విడిపోయారని, అధికారంలోకి వచ్చాక తండ్రి సమకాలికుడైన చంద్రబాబును జగన్ అవమానించిన తీరును సామాన్య ప్రజానీకం మరచి పోలేదని తెలియజేశారు. చంద్రబాబు సీఎంగా ఉండడం ఆంధ్రుల అదృష్టమని ఢిల్లీలో రాజశేఖర్ రెడ్డి షాపింగ్ కు వెళ్లినప్పుడు చెప్పారని, దేశంలో చంద్రబాబుకున్న గౌరవ, ప్రతిష్టలకు ఇదో ఉదాహరణని వివరించారు. అధికారంలో ఉండగా స్టీల్ ప్లాంట్ సమస్యపై పిల్లి మొగ్గలు వేసి.. ప్రైవేటీకరణ ప్రతిపాదనకు పరోక్షంగా సహకరించారని ఆరోపించారు.

అభివృద్ధి చేస్తున్నందుకా వెన్నుపోటు దినం

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ఊపందుకుందని గంటా చెప్పారు. వైసీపీ హయంలో ఏపీ గుంతలకు కేరాఫ్ అడ్రస్ గా ఉండేదని, కూటమి హయంలో 50 వేల గుంతలు పూడ్చామని, వేల కిలోమీటర్ల పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ రోడ్లు వేశామని తెలిపారు. "వైసీపీ స్మశానంగా మార్చిన అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చి దిద్దుతున్నందుకా? ఆంధ్రుల జీవనాడి పోలవరాన్ని పట్టాలెక్కించినందుకా? రైల్వే జోన్ సాధించి పనులు ప్రారంభించినందుకా? మెట్రో రైల్ కు రూ.17,232 కోట్లతో డీపీఆర్ తయారు చేసి ముందుకు వెళ్తున్నందుకా? విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.14,400 కోట్ల ప్యాకేజీ తీసుకువచ్చినందుకా? దేనికి వెన్నుపోటు దినం పిలుపిచ్చారని" ఆయన వైసీపీ నాయకులను నిలదీశారు.అధికారం చేపట్టిన రోజునే 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్.. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ.. ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు.. రూ.3 వేల పెన్షన్ రూ.4 వేలకు పెంపు.. దస్త్రాలపై ముఖ్యమంత్రి సంతకాలు చేశారని గుర్తు చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ మొదలైందని, మహిళలకు ఉచిత బస్సును ఆగస్టు 15. నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈనెల 12 నుంచి తల్లికి వందనం.. రైతులకు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. చరిత్రలో లేని విధంగా కూటమి పార్టీలు 55.30 శాతం ఓట్లతో 94 శాతం సీట్లు సాధించాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ గెలిస్తే రాష్ట్రానికి.. ప్రజలకు.. నష్టమనే భయంతో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు 95 వేలు.. భీమిలిలో తనకు 93 వేలు.. మంగళగిరిలో 91 వేల భారీ మెజారిటీలు ఇచ్చారని తెలిపారు. 6 శాతం సీట్లు తెచ్చుకున్న వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదని, హోదా ఇవ్వలేదని ఏడాదిగా జగన్ అసెంబ్లీకి రాలేదన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి గంగా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

88వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,

ప్రారంభోత్సవాలను చేసిన నగర మేయర్

ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన గాజువాక నియోజవర్గం పరిధిలోని జోన్ 6 లో 88 వ వార్డులో గల యాదవ జగ్గరాజుపేట, దువ్వాడ సెక్టర్ 1, ఇంద్రనగర్, మంగళ పాలెంలో పరదేశమ్మ కాలనీ, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీ ప్రాంతాలలో సుమారు రూ.144.51 లక్షల వ్యయంతో 88 వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు తో కలిసిపలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టిందని, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శాసనసభ్యులు సారథ్యంలో మన పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ముందుగా నగర మేయర్ గాజువాక పరిధిలోని యాదవ జగ్గరాజుపేట లో రూ.19.95 లక్షల వ్యయంతో సిసి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి, దువ్వాడ సెక్టర్ 1 లో రూ.40.62 లక్షల వ్యయం తో ఖాళీ స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణానికి, ఇంద్రా నగర్ రూ.43.98 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపనలను చేశారు. అనంతరం మంగళ పాలెం లో గల పరదేశమ్మ కాలనీలో రూ.19.98 లక్షల నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో రూ.19.98 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ లను స్థానిక కార్పొరేటర్ తో కలిసి ప్రారంభోత్సవాలను చేశారు. అనంతరం జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీ నివాసితులు , స్థానిక కార్పొరేటర్ మొల్లి ముత్యాలు మాట్లాడుతూ ఈ కాలనీలో ప్రధానంగా తాగునీటి సమస్య ఉందని ,రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా జరుగుచున్నదని, వీధిలైట్లు సరిగా లేనందున పాములు సంచరిస్తూ చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, బస్సు సౌకర్యం కూడా సరిగాలేదని, సుమారు తొమ్మిది వేల గృహాలు ఉన్న ఈ ప్రాంత ప్రజలకు అన్ని మౌలిక వసతులతో కూడిన స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని మేయర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులతో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీ ప్రజలకు అవసరమగు మౌలిక సదుపాయాలను తాగునీటిని, వీధి దీపాలను, స్మశాన వాటిక ఏర్పాటుకు అధికారులతో కలిసి చర్చించి వెంటనే కార్యాచరణ చేపడతామని మేయర్ నివాసితులకు తెలిపారు.ఈ కార్యక్రమంలోజోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి, కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం. ఆర్.ఎన్. అప్పారావు , ఉప కార్యనిర్వాక ఇంజనీర్లు ,సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ

ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి చంద్రబాబు చేసిన మోసాలు,అరాచకాలు, అన్యా యాలపై వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు దక్షిణ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విశాఖపట్నం జిల్లా పరిషత్తు జంక్షన్ నుండి జిల్లా కలెక్టర్ల వారి కార్యాలయం కు బుధవారం ఉదయం వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ ఆనాడు ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి దొడ్డిదారిలో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు ఈరోజు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆయన ఆరోపించారు. అధికారం చేపట్టిన నాటి నుండి వైసీపీ నాయకులను, కార్యకర్తలను టార్గెట్ చేస్తూ అనేక రకాలుగా కేసులు బనాయించి అరాచక పాలన సాగిస్తూ సంవత్సరం గడిపేసారని, ప్రజల సంక్షేమం కోసం ఏనాడు పట్టించుకోవడం లేదని అన్నారు . వచ్చే ఎన్నికల్లో వీటి అన్నిటికీ తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు,శాసనమండలి సభ్యురాలు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, మాజీఎమ్మెల్యేలు, సమన్వయకర్తల, కార్పొరేటర్లు, మాజీకార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,సభ్యులు, రాష్ట్ర,పార్లమెంట్,సిటీ నాయకులు,మహిళా విభాగం నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల మరియు కలసపాడు మండలను రేషన్ దుకాణాలను ఆకస్మికగా తనిఖీ చేసిన బద్వేల్ డివిజనల్ అధికారి చంద్రమోహన్

బద్వేలు ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: బద్వేల్ డివిజనల్ అధికారి చంద్రమోహన్ ఆకస్మికంగా రేషన్ దుకాణాలను తనిఖీ 65 సంవత్సరాలు పైబడిన వృద్ధాప్యం చెందిన వాళ్లకూ వికలాంగులకు శాశ్వతంగా మంచాన ఉన్నవారికి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలని పోరుమామిళ్ల మండలం లోని షాప్ నెంబర్ 11 చెన్నారెడ్డిపేట షాప్ నెంబర్ 28 కవలకుంట్ల అలాగే కలసపాడు మండలంలోని పిడుగుపల్లె తనిఖీ చేశారు

బాల్యవివాహాలను అరికట్టాలి

లింగ వివక్షత ను నిర్మూలిద్దాం

ఆడ, మగ ఇద్దరు సమానమే

బుక్కరాయసముద్రం జూన్ 04 యువతరం న్యూస్: బుక్కరాయ సముద్రంమండలం లోని వెంకటా పురం గ్రామం లోని అంగన వాడి సెంటర్ నందువైద్యాధికారి డి. ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో బాల్యవివాహాలను అరికట్టాలి అన్న నినాదం తో ర్యాలీ ని నిర్వహించడం జరిగింది.లింగ వివక్షత పై, మరియు బాల్యవివాహల రద్దు పై అవగహన మరియు ర్యాలీ ని ఎస్. పర్వీన్ ఆరోగ్య విద్యా బోధకురాలు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఆడపిల్లలకు 18సంవత్సరాలు, మగపిల్లలకు 21సంవత్సరాలు సరైన వివాహ వయసు అని తెలియచేయడం జరిగింది. చిన్న వయసు లో వివాహం చేయటవలన త్వరగా గర్భము వచ్చట వలన గర్భస్రావం కలుగుట, కడుపులోనే బిడ్డ చనిపోవడం, నెలలు నిండకనే కాన్పు అగుట, తక్కువ బరువు కల బిడ్డ పుట్టడం సమస్యల వలన తల్లికి, బిడ్డ కి కూడా ప్రమాదం ఏర్పడుతుందని చెప్పడం జరిగింది. ఈ సమావేశం నందు ఆరోగ్య కార్యకర్తలు కవిత, ఆదిలక్ష్మమ్మ, అంగన్వాడీ కార్యకర్త పెద్దక్క మరియు ప్రజలు, ఆశాకార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోనే సాధ్యం

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

బుక్కరాయసముద్రం జూన్ 04 యువతరం న్యూస్: ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది ఐన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వారి అభిమానులతో కేక్ కట్ చేసి సంబరాలు చేయనుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు రాష్ట్రంలో సంక్షేమం అందిస్తూ ప్రజల లు లబ్ధిపోంది ఆనందంగా ఉన్నారు అభివృద్ధి చేస్తూ రాష్ట్రలో పెట్టు బడులు పెట్టడానికి కంపెనీ లను ఆహ్వానిస్తున్నారు కంపెనీ లు వస్తే యువతకు ఉద్యోగలు వస్తాయి వెనుకబడిన అనంతపురం జిల్లా కి కీయ లాంటి పరిశ్రమ ను స్థాపించడం చాలా గర్వకారణం అని గుర్తు చేశారు రాష్ట్రం అభివృద్ధి ఒక్క ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అభిమానులు భరత్, నవీన్, మసూద్, నరేంద్ర,విజయ్, రాజేంద్ర, యశ్వంత్,రాము తదితరులు పాల్గొన్నారు.

జూన్ 6 నుండి 12 వరకు స్వామి వారి కళ్యాణ వేడుకలు

కళ్యాణోత్సవాలకు పోర్టు వెంకన్న దేవస్థానం ముస్తాబు

భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించాలి : ఆలయ ఈవో శ్రీనివాసరావు

ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: విశాఖ పోర్టు ఏరియాలోని శ్రీ శృంగమణి పర్వతంపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుక్క ళ్యాణ మహోత్సవాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ముస్తాబైంది. ఈనెల 6 నుండి 12వ తేదీ వరకు శ్రీవారి కళ్యాణ వేడుకలు ఘనంగా జరుగుతాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాసరావు తెలియజేశారు. స్వామివారి కళ్యాణోత్సవం 7వ తేదీ సాయంత్రం 7గంటలకు జరుగుతుంది.8వ తేదీ సాయంత్రం 6 గంటలకు గరుడ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ నిర్వహిస్తారు.9వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పండిత గోష్టి మహదాశీర్వచన ఉంటుంది. 10వ తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీ స్వామి వారి తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో పైలెట్ లాంచీలో సముద్రంలో ఊరేగిస్తారు. 11వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు సముద్ర స్నానం,అన్నదానం ఉంటుంది సాయంత్రం 6 గంటలకు చోరోత్సవం,12వ తేదీ సాయంత్రం 6 గంటలకు పుష్పాంజలి సేవ ఉంటుంది. 22వ తేదీన 16రోజుల పండుగ పాలికా విసర్జనంతో ఉత్సవాలు ముగుస్తాయి. శ్రీ స్వామివారి కళ్యాణ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించాలని ఈఓ శ్రీనివాసరావు కోరారు. ఈ ఉత్సవాలను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభిస్తారు.

దక్షిణ నియోజకవర్గంలోసీతం రాజు సుధాకర్

సమక్షంలో పలువురు వైసీపీ నుండి టిడిపిలో చేరిక

ఉత్తరాంధ్ర ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని విశాఖ దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి,ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు. బుధవారం అయన కార్యాలయంలో జీవీఎంసీ 38వార్డ్ వైసీపీ ఇంచార్జి, శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ ధర్మకర్త బెహరా వెంకటరత్నం,38వార్డ్ వైసీపీ బూత్ ప్రెసిడెంట్లు,కార్యకర్తలు సీతంరాజు సుధాకర్ సమక్షంలో టీడీపీలో చేరారు.వారికి సీతంరాజు సుధాకర్ తెలుగుదేశం కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సీతంరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనమైపోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిదిశగా పయనిస్తోందన్నారు.తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు సముచిత గౌరవం లభిస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పాలనకు మద్దతుగా అనేకమంది స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు.బెహరా వెంకటరత్నం మాట్లాడుతూ మానవత్వానికి మారుపేరైన దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి సీతంరాజు పనితీరుపై ఆకర్షితురాలై, అయన పిలుపు మేరకు అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరినట్లు తెలిపారు.సీతంరాజు నాయకత్వంలో అంకిత భావంతో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



కర్నూలు విద్య జూన్ 4 యువతరం న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా రంగప్ప మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఉచిత మరియు నిర్బంధ విద్యకు పిల్లల హక్కు చట్టం, 2009 (ఆర్టీఈ) ద్వారా ఉచితంగా ప్రైవేట్, కార్పొరేట్ అన్ హెడెడ్ విద్యాసంస్థలలో పేద బడుగు బలహీన వర్గాలకు 25 శాతం ఉచిత సీట్లు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులు కడితేనే మీ పిల్లలకు ఇక్కడ ఉచిత సీట్ అలాట్మెంట్ అవుతుంది లేకపోతే మేము మా పాఠశాలలో చేర్పించుకోము. విద్యార్థులు తల్లిదండ్రులు ఎందుకు మేము డబ్బులు చెల్లించాలి, ప్రభుత్వం మాకు ఉచితంగా ఇచ్చిన సీట్లు కదా అని ఆ పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే ఆ యాజమాన్యం మీరు ఎవరికైనా చెప్పుకోండి మాకు మాత్రం కచ్చితంగా డబ్బులు చెల్లిస్తేనే మీ పిల్లల్ని ఆ పాఠశాలలో చేర్పించుకుంటాము లేకపోతే లేదు అని కరాకండిగా చెప్పే పరిస్థితి బుధవారం మన జిల్లాలో ఏర్పడింది కాబట్టి మీరు తక్షణమే ఆర్టీఈ 12 (1)(2) నిబంధన ప్రకారం ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోని ఆర్టీఈ ద్వారా ఏ పాఠశాలలు అయితే విద్యార్థులకు సీటు వచ్చిందో ఆ పాఠశాలల్లో ఎలాంటి డబ్బులు చెల్లించకుండా విద్యార్థులను చేర్పించుకోనేల చర్యలు తీసుకోవాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యాసంస్థల సంబంధించి ఎలాంటి అడ్మిషన్లకు అనుమతులు ఇవ్వకముందే జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యం ముందస్తు అడ్మిషన్ చేయడమే కాక విద్యనే వ్యాపారంగా చేసుకుని జీవో నెంబర్ 1 నిబంధనలను తుంగలో తొక్కుతూ ఫీజుల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నాడు. అలాగే టెక్నో, ఈ టెక్నో, ఒలంపాడ్, అని పేరుతో అధిక ఫీజులు వసూలు చేయడం. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, పూ, బెల్ట్, నోట్ బుక్స్, ఇలా విచ్చలవిడిగా పాఠశాల యాజమాన్యమే తరగతుల వారిగా డబ్బులు నిర్దేశించి తక్కువ రేటు కొనుక్కొని విక్రయించి అధిక రేటుకు అమ్ముతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా వ్యవహరించటం వారి అవినీతికి నిదర్శనం అని యాజమాన్యం అవినీతిలో మండల విద్యాశాఖ అధికారులకు భాగస్వామ్యం ఉందని అర్థం అవుతుంది. కావున మండల విద్యాశాఖ అధికారులు తెలియజేసి పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మేము ఇచ్చిన ఈ వినతిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో విద్యుత్ శాఖలో వివిధ క్యాటగిరి లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి

కర్నూలు క్రీడలు జూన్ 4 యువతరం న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో వివిధ కేటగిరీలో పదివేలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నాడు సిఆర్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, సరఫరా సంస్థల్లో దాదాపు పదివేలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని దీంతో ప్రస్తుతం విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగస్తులపై పని భారం పడడంతో వారు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అదేవిధంగా ప్రతి సంవత్సరం డిగ్రీ పట్టభద్రులైన నిరుద్యోగులు ఉద్యోగాల కోసం చాలా సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ స్పందించి విద్యుత్ శాఖలో కాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తే ప్రస్తుత ఉన్న ఉద్యోగులకు పని భారం తగ్గడమే కాకుండా నూతనంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసే నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని కావున రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నెరవేరాలంటే శాఖల వారీగా ఖాళీలను భర్తీ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు డిఎస్సి నోటిఫికేషన్ తప్ప ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వలేదని ఇప్పటికైనా నిరుద్యోగుల ఆగ్రహానికి గురికాకముందే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖలోని జన్ కో, ట్రాన్ కో, ఎస్ పి డి సి ఎల్, సి పి డి సి ఎల్, ఈపీడీసీఎల్, లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్స్, జూనియర్ అసిస్టెంట్, జూనియర్ లైన్మెన్, ఆఫీస్ సబార్డినేటర్, ఆఫీస్ అసిస్టెంట్ , స్విఫ్ట్ ఆపరేషన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను కలుపుకొని ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న, నగర నాయకులు శ్రీకాంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో 2.38 లక్షల మందికి యోగా శిక్షణ

నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ





కర్నూలు మున్సిపాలిటీ జూన్ 4 యువతరం న్యూస్:నగరంలోని 137 సచివాలయాల పరిధిల్లో 2,38,192 మంది పౌరులకు, మూడు విడతల్లో ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నట్లు నగరపాలక అదనపు ఆర్జీవి కృష్ణ తెలిపారు. బుధవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా ఖజానా వద్ద అదనపు కమిషనర్ 'స్ట్రీట్ యోగా'లో పాల్గొని, ఆసనాలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలను, నగరంలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలో 2,19,377 లక్షల మందిని యోగా యాప్‌లో నమోదు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలని ఆదేశించగా, ఆ సంఖ్యకు దాటి 2,38,192 మంది యోగా ఉచిత శిక్షణకు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. వారందరికీ ఆయా సచివాలయ పరిధిలో కార్యదర్శుల ద్వారా మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని, తొలి దశ ప్రక్రియ ఇప్పటికే జరుగుతుందని చెప్పారు. వారంలోగా 2.38 మందికి శిక్షణ పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా యోగా యాప్‌లో నమోదు చేసుకున్న వారంతా ఈ నెల 21న నగరంలో నిర్వహించనున్న మెగా యోగా డే కార్యక్రమంలో పాల్గొనాలని అదనపు కమిషనర్ కోరారు.అనంతరం లక్ష్మీపురం, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అదనపు కమిషనర్ అకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టిక పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో మెరుగైన పారిశుద్ధ్యం అందించేందుకు కృషి చేయాలని, ఫిర్యాదులు రానీయకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, యోగా సంఘం కార్యదర్శి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

అహంకార పరిపాలనకు ముగింపు పలికి, తెలుగు ప్రజలు కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టిన అపూర్వమైన రోజున ఘనంగా సంబరాలు



పార్వతిపురం మన్యం ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: విధ్వంసానికి చరమగీతం పాడి చంద్రబాబు పాలనకి చరితాత్మక విజయం అందించిన రోజు గుర్తుగా, మన కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో, అలాగే జియ్యమ్మవలస మండలం ఇటిక గ్రామంలో కూటమి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల టిడిపి నాయకులు సొంటేన శ్రీ రాముల నాయుడు నీటి సంఘం చైర్మన్ సత్యం నాయుడు మాజీ సర్పంచ్ గజపతి మండల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నెరవేరిన అనంత వాసుల కల

అనంతపురం – కె.ఎస్.ఆర్ బెంగళూరు మెమూ రైలు ప్రారంభం

జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

అనంతపురం రైల్వేస్టేషన్ నుంచి ప్రసన్నాయనపల్లి స్టేషన్ వరకు రైలులో ప్రయాణించిన ఎంపీ, ఎమ్మెల్యే

అనంతపురం ప్రతినిధి జూన్ 04 యువతరం న్యూస్: అనంతపురం రైల్వేస్టేషన్ లో బుధవారం మధ్యాహ్నం అనంతపురం – కె.ఎస్.ఆర్ బెంగళూరు (రైలు నం. 66560 అనంతపురం – కె.ఎస్.ఆర్ బెంగళూరు మెమూ) రైలును జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైలును ప్రారంభించి అనంతపురం రైల్వే స్టేషన్ నుంచి ప్రసన్నాయన పల్లి రైల్వేస్టేషన్ వరకు రైలులో ఎంపీ, ఎమ్మెల్యే, రైల్వే అధికారులు ప్రయాణించారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నుంచి కె.ఎస్.ఆర్ బెంగళూరుకు రైలు ఏర్పాటు చేసే సువర్ణావకాశం తమకు లభించిందన్నారు. అనంతపురం నుంచి బెంగళూరుకు ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు, విద్యార్థులు కేవలం 50 రూపాయలతో వెళ్ళవచ్చన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే శాఖ మంత్రులు అశ్విని వైష్ణవ్, వి.సోమన్నల సహకారంతో అనంతపురం నుంచి కె.ఎస్.ఆర్ బెంగళూరుకు రైలును విజయవంతంగా ఏర్పాటు చేసుకున్నామన్నారు., ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో ఈ రైలు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నుంచి బెంగళూరు వెళ్లేదని, వెస్ట్రన్ రైల్వే ఆధ్వర్యంలో ఉన్న పుట్టపర్తి – బెంగుళూరు నుంచి, సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో అనంతపురం నుంచి రైలు ఏర్పాటు చేయాలంటే ప్రత్యేకంగా పైలట్ కావాల్సి ఉందని చెప్పారని, ఈ విషయమై రైల్వే మంత్రి సోమన్నతో మాట్లాడడం జరిగిందన్నారు.ఆయన రైల్వే అధికారులతో మాట్లాడి రైల్వే కోర్టుకు వెళ్లారని, తాము పట్టుదలతో అనంతపురం బెంగళూరు రైలు పోరాడి సాధించు కున్నామన్నారు. ఎంతో కష్టసాధ్యమైన పనిని ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రెండు ప్రాంతాల రైల్వే అధికారుల సహకారంతో ఏర్పాటు చేసుకున్నామన్నారు.ఈ రైలు ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరమన్నారు. గతంలో 8 బోగిలతో నడుస్తుండగా, ఇప్పుడు 12 బోగిలతో అనంతపురం నుంచి బెంగళూరుకు రైలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గుంతకల్లు నుంచి బెంగళూరుకు కూడా ట్రైన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ఈ రైలు ఏర్పాటు చేయడం పట్ల నగరవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిందని, ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టబడి ఉందన్నారు. ఇప్పటికే పెన్షన్, గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, తల్లికి వందనం, ఇతర పథకాలు కూడా అమలు చేస్తామన్నారు. జిల్లాలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ బాగా పని చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం గుంతకల్లు రైల్వే డివిజన్ కు 500 కోట్ల రూపాయలను కేటాయించారన్నారు. అనంతపురం రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులను 50 కోట్ల రూపాయలతో చేపడుతున్నారని, ధర్మవరం, తాడిపత్రి, గుంతకల్లు, హిందూపురం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతపురం స్టేషన్ లో త్వరలోనే వాటరింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని డిఆర్ఎంకి సూచించారు. అనంతపురం మీదుగా విజయవాడ నుంచి బెంగళూరుకు వందే భారత్ ఎక్స్ప్రెస్ ట్రైన్ ని ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నం వెళ్లే మచిలీపట్నం ఎక్స్ప్రెస్ ప్రతిరోజు వెళ్లేలా చూడాలని కోరామన్నారు. యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే రాజధాని ఎక్స్ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే ఎక్స్ప్రెస్ యాడికి మండలం రాయల్ చెరువులో నిలపాలని, యశ్వంతపూర్ నుంచి లాతూర్ రోడ్ కు వెళ్లే ఎక్స్ప్రెస్ అనంతపురంలో నిలపాలని కోరడం జరిగిందన్నారు. యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే ఎక్స్ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ఇందుకు రైల్వే అధికారుల కృషి చేయాలని ఎంపీ సూచించారు. గార్లదిన్నె మండలంలోని గార్లదిన్నె నుంచి పెనకచెర్లకు వెళ్లే రోడ్డులో, అనంతపురం – ఎద్దులపల్లికి వెళ్లే రోడ్ లో, కొండాపురం క్రాస్ నుంచి పామిడి మండలం వెళ్లేదారిలో అండర్ పాస్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పండుగ వాతావరణంలో అనంతపురం – కె.ఎస్.ఆర్ బెంగళూరు రైలు ప్రారంభించుకున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తమ కూటమి ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం అయిన సందర్భంగా నేడు ఈ కార్యక్రమం చేయడం సంతోషకరమన్నారు. అనంతపురం, హిందూపురం ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బి.కె.పార్థసారథి లు పార్లమెంట్ లో మాట్లాడారని, ఎన్నో ఏళ్ల కల అయిన అనంతపురం నుంచి బెంగళూరుకి రైలు వచ్చేలా వారు కృషి చేశారన్నారు. ఈ రైలులో కేవలం 50 రూపాయలతో బెంగళూరుకు వెళ్ళవచ్చన్నారు.ఈ రైలు వచ్చేందుకు ఎంతగానో కృషి చేసిన ఎంపీ అంబికాకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం నుంచి సాయంత్రం కూడా బెంగళూరుకి రైలు ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు. ఈ విషయమై పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడాలన్నారు. అలాగే అనంతపురం నుంచి విజయవాడకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని, విజయవాడకు వెళ్లాలంటే ఇక్కడి నుంచి ప్రత్యేకంగా రైలు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రస్తుతం ఉన్న రైలుకు ప్రత్యేకంగా మరో రెండు బోగీలు ఏర్పాటు చేయాలని కోరారు.కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళి, డిసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘం డైరెక్టర్ ఈశ్వర్, మెడికల్ బోర్డు మెంబర్స్ రమణ, నరసింహులు, సౌత్ సెంట్రల్ రైల్వే డీజీఎం ఉదయ్ నాథ్, రైల్వే సీనియర్ డీసీఎం మనోజ్, సీనియర్ డిఓఎం శ్రవణ్ కుమార్, సీనియర్ డిఈఈ, టిఆర్ఐ సుదర్శన్ రెడ్డి, ఎడిఆర్ఎం సుధాకర్, రైల్వే స్టేషన్ మాస్టర్ అశోక్ కుమార్, స్టేషన్ ఎస్సిఈ మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలి



జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





కర్నూల్ వైద్యం జూన్ 4 యువతరం న్యూస్: శాంతియుత సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.నిబంధనలు పాటించాలి. పోలీసులకు సహకరించాలి.చట్టం ముందు అందరూ సమానులే , చట్టాలకు లోబడి ఉండాలి. సోషల్ మిడియాలో వచ్చే వదంతులను నమ్మకూడదు.ప్రజలు కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలని ల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో శాంతియుత సమావేశం నిర్వహించారు. ఈ నెల 7 వ తేదిన బక్రీదు పండుగ సంధర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కర్నూలు నగరంలోని వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...ప్రజలు కుల, మతాలనే బేధం లేకుండా భక్తి ప్రపత్తులతో అధ్యాత్మిక వాతవరణంలో పండుగలను జరుపుకోవాలన్నారు. అందరూ కలిసి మెలిసి సోదర భావంతో శాంతియుతంగా ఉండాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులే, చట్టాలకు లోబడి ఉండాలన్నారు. చట్టాలను గౌరవించాలన్నారు. ఒకరినొకరు గౌరవించుకోవాలన్నారు. చట్టాన్ని చేతుల్లోకి చేతుల్లో తీసుకోకుండా సమాచారం ఇస్తే పోలీసుల పరంగా న్యాయం చేస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. కర్నూలు జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా కొనసాగుతుందన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే దయల్ 100 కి గాని, స్థానిక పోలీసులకు గాని తెలియజేయాలన్నారు.ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను పటిష్టం చేస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ... సుహృద్భావ వాతావరణం కల్పించడం కోసం కృషి చేయాలన్నారు. సమయస్ఫూర్తితో ఉండాలన్నారు. వదంతులు నమ్మకూడదన్నారు. సమాజంలో అందరూ సమిష్టి గా ఉంటూ బక్రీదు పండుగ, త్వరలో వచ్చే వినాయకచవితి పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటూ పోలీసులకు సహకరించాలన్నారు. కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్ పరిధిలోని బాలజీ నగర్ స్టాంటన్ పురం మధ్యలో ఒక పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని మత పెద్దలు జిల్లా ఎస్పీ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు ఇంచార్జ్ డిఎస్పీ శ్రీనివాసాచారి, మత పెద్దలు, ప్రభుత్వ ఖాజీ మౌలానా షేక్ అబ్దుల్ సలాం, మౌలానా సయ్యద్ జాకీర్ అహమ్మద్ రషాధి, సందడి చంద్రశేఖర్, గోరంట్ల రమణ, ఇంథియాజ్ ఖాన్ , షేన వాజ్, సిఐలు... తేజమూరి, కేశవరెడ్డి, రామయ్యనాయుడు, నాగరాజా రావు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

యస్ఏపి క్యాంపు బైపాస్ పై వాహనాల ప్రయాణం



కర్నూలు మున్సిపాలిటీ జూన్ 4 యువతరం న్యూస్: నగర పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. బుధవారం ఆయన యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్ళారి చౌరస్తాలో వాహనాల రద్దీని నియంత్రించాలనే రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు, యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. 130 మీటర్ల బైపాస్ రహదారి నిర్మాణం నిర్మించి, యస్ఏపి క్యాంపు అంతర్గత రహదారికి అనుసంధానం చేసి, హైదరాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలను ఇంటర్ నేషనల్ ఫంక్షన్ సమీపంలో నుండి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోకి చేరుకునేలా చర్యలు చేపట్టామన్నారు. తద్వారా బళ్ళారి చౌరస్తాలో ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. రూ.85 లక్షలతో పనులను చేపట్టామని, ఇప్పటికే డబ్లూబియం రహదారి పూర్తి అయిందని, మధ్యనున్న గేటును సైతం తొలగించడం జరిగిందన్నారు. బుధవారం నుండి వాహనాల ప్రయాణం మొదలైందని, త్వరలో బైపాస్ రహదారి పనులు పూర్తి చేస్తామన్నారు.అంతకుముందు బుధవారపేట, సి.క్యాంపు రైతుబాజార్, అశోక్ నగర్, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. 15వ వార్డు బుధవారపేట మైదానంలో రూ.40 లక్షలతో చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించారు. మొక్కలు, నడకబాట, వ్యాయామ పరికరాల పనులు పూర్తి అయ్యాయని కమిషనర్ తెలిపారు. అలాగే మారెమ్మ గుడి దగ్గర ప్రధాన మురుగు కాలువ వద్ద ప్రజలు వ్యర్థాలు వేయకుండా రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రైతు బజార్ నందు ర్యాంపు, రేకు షెడ్డు పనులను చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆనంద్ థియేటర్ హంద్రీ నదిలో వ్యర్థాలు తొలగించాలని, ఒడ్డున పచ్చదనం పెంపొందించాలని కమిషనర్ ఆదేశించారు.కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈలు మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, బిల్డింగ్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, పారిశుద్ధ్య తనిఖీదారులు అనిల్, రమేష్, టిఏఈలు మహేష్, రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యేతో కలిసి సందర్శించిన డిసిహెచ్ఎస్

పార్వతిపురం మన్యం ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: బుధవారం నాడు గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న భద్రగిరి 50 పడకల ఆసుపత్రిని డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ సర్వీసెస్ డాక్టర్ గొర్లి నాగభూషన్ సందర్శించారు. కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తో కలిసి ఆసుపత్రి నిర్మాణ పనులను స్వయంగా వెళ్లి పరిశీలించారు. వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అసాంఘిక కార్యక్రమాల పై ప్రత్యేక నిఘా

కొత్తపల్లి జూన్ 4 యువతరం న్యూస్: గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాల పై ప్రత్యేక నిఘా ఉంచామని ఆత్మకూరు గ్రామీణ సీఐ సురేష్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం ఉదయం కొక్కెరంచ గ్రామంలో కార్డన్ సర్చ్ నిర్వహించారు అనుమానితులు, గతంలో నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. 60 మద్యం సీసాలు, సరైప పత్రాలు లేని 14 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేకున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై జయశేఖర్,పాములపాడు ఎస్సై సురేష్ బాబు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంగమేశ్వరంలో పెరుగుతున్న కృష్ణాజలాలు

కొత్తపల్లి జూన్ 4 యువతరం న్యూస్: సప్తనాధుల సంగమేశ్వరంలో కృష్ణాజలాలు పెరుగుతున్నాయి శ్రీశైల జలాశయంలో నీటి మట్టం 834.60 అడుగులకు చేరుకోవడంతో గర్భాలయం పుష్కరఘాట్ పైవరకు కృష్ణాజలాలు చేరాయి. 838 అడుగులకు చేరితే ఆలయంలోకి నీరు ప్రవహిస్తాయి. ఆలయం త్వరగా మునుగు తుందేమో నని భక్తులు సంగమేశ్వరానికి తరలివస్తున్నారు.

బోగోలలో యోగ దినోత్సవ వేడుకలు

వెల్దుర్తి జూన్ 4 యువతరం న్యూస్: వెల్దుర్తి మండలంలోని బోగోలు గ్రామంలో బుధవారం యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. సర్పంచ్ అమర్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అమర్నాథ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగ ఒక భాగం కావాలన్నారు.

సబ్సిడీ వేరుశనగ పంపిణీ

వెల్దుర్తి జూన్ 4 యువతరం న్యూస్: వెల్దుర్తి మండలంలోని బోగోలు గ్రామంలో బుధవారం సబ్సిడీ వేరుశనగను పంపిణీ చేశారు. సర్పంచ్ అమర్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు ఏ అవకాశాలు సద్వినియోగం చేసుకో వాలన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం దృష్ట్యా సబ్సిడీ వేరుశన పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం కాదు....

పశ్చాత్తాప దినం చేసుకోండి!

చెల్లి అశోక్ తీవ్ర విమర్శ లు.

అమలాపురం ప్రతినిధి జూన్ 4 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్లో వైసిపి రాక్షస పాలనకు నేటికీ సరిగ్గా ఏడాది క్రితం ప్రజలు చమర గీతం పాడారని టిడిపి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజలను తీవ్రంగా వేధించిన నాటి పాలకులకు ఎన్నికల ఫలితాల ద్వారా ప్రజలు చాచి కొట్టినట్టు బుద్ధి చెప్పారని ఆయన అన్నారు ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్ వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు, గత ఐదేళ్లలో ప్రజలకు చేసిన మోసానికి జగన్ నిజానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని కానీ అందుకు భిన్నంగా వెన్నుపోటు దినం అంటూ కొత్త నాటకాలకు తరలిపారని అశోక్ ఎద్దువా చేశారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ నాల్గవ తేదీని వైసీపీ నాయకులు పశ్చాత్తాప దినం గా జరుపుకోవాలని ఆయన హితవు పలికారు రాష్ట్రంలో కొనసాగుతున్న కుటమి ప్రభుత్వం పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందండాన్ని చూసి వైసిపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని అందుకే వారికి అలవాటు అయిన రీతిలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారని అశోక్ మండి పడ్డారు.

క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా

క్షేత్ర స్థాయిలో వ్యవస్థను బలోపేతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్ జూన్ 04 యువతరం న్యూస్: క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా క్షేత్ర స్థాయిలో వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం అమలు చేస్తున్న వన్ స్టాప్ సెంటర్, మహిళా హెల్ప్‌లైన్, నారీ అదాలత్, శక్తి సదన్ తదితర కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు..క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా జిల్లా హెడ్ క్వార్టర్ లోనే కాకుండా డివిజనల్, మండల హెడ్ క్వార్టర్ లో ఈ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఇందుకోసం అంగన్వాడి వర్కర్ల సేవలతో పాటు మహిళా పోలీస్ ల సేవలను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. వన్ స్టాప్ సెంటర్ లో అందించే సేవలకు సంబంధించి రిజిస్టర్ లు ఖచ్చితంగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వన్ స్టాప్ సెంటర్ భవన నిర్మాణం అసంపూర్ణంగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఎస్టిమేట్స్ రూపొందించి తనకు పంపాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. మహిళా హెల్ప్‌లైన్, నారీ అదాలత్, బేటి బచావో బేటి

పడావోగురించి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు.. శక్తి సదన్ కి సంబంధించి వొకేషనల్ ట్రైనింగ్ తీసుకున్న మహిళలకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమల శాఖ సమన్వయంతో పరిశ్రమలతో టై అప్ చేయాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. అక్కడ ఉన్న మహిళలను అందర్నీ ఎస్ హెచ్ జీ గ్రూప్ ల్లో చేర్పించాలన్నారు. అదే విధంగా ఏ ప్రభుత్వ పథకం ద్వారా అర్హత ఉందో, ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో పరిశీలించి, ఆ స్కీముల్లో ఈ మహిళలను చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు. ఏ విధంగా వీరికి ఉపాధి కల్పించి సాయం చేయవచ్చో చూడాలన్నారు. ఇందుకోసం ఒక కో ఆర్డినేటర్ ఏర్పాటుచేసి వీరికి హెల్ప్ చేసే విధంగా చర్యలు తీసు

కోవాలని కలెక్టర్ ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు. అదే విధంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి ద్వారా కూడా అర్హులైన మహిళలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శిశు సంక్షేమ మహిళా అభివృద్ధి అధికారులకు ప్రభుత్వం మహిళల కొరకు అమలు చేస్తున్న అన్ని పథకాలపై అవగాహన కలిగి ఉండి, క్షేత్ర స్థాయిలో మహిళలకు తెలియచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ ద్వారా సర్వీస్లకు సంబంధించి రిజిస్టర్ లు ఖచ్చితంగా మెయింటైన్ చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పరిహారం కేసులను పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు కలెక్టర్ కార్యాలయానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఐసిడిఎస్ పిడి నిర్మల, డిఎంహెచ్వో డాక్టర్.శాంతి కళా, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ , ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాన గంధర్వుడు పద్మశ్రీ ఎస్పీ .బాలసుబ్రమణ్యం

తెలుగు నేపథ్య గాయకుడు సంగీత దర్శకుడు నటుడు అభిమానులు ముద్దుగా పిలిచే బాలు అనే శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం దశాబ్దాల పాటు సినీ సంగీత పేక్షకుల హృదయసామ్రాట్ గా పాటలశిఖరంమై నిలిచారు పద్మశ్రీ ఎస్పీ. బాలసుబ్రమణ్యం/బాలు 1946 జూన్ 4వ తేదీ న నాటి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కోనేటి మ్మపేట గ్రామంలో జన్మించారు తండ్రి సాంబమూర్తి హరికథ పండితులుచిన్నతనం నుండి బాలుకు పాటలు అంటే మహా ఇష్టం ఆ ఇష్టమైన పాటలే ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది/తండ్రి కోరికతో ఇంజనీర్ కావాలనే ఆశయంతో మద్రాస్ వచ్చి చదవడం ప్రారంభించారు ఆ సమయంలో పాటలు పోటీల్లో పాల్గొని ఆయన అనేక బహుమతులు గెలుచుకున్నారు 1964లో మద్రాస్ తెలుగు కల్చలర్ ఆర్గనైజేషన్ నిర్వహించిన పాటల పోటీల్లోప్రథమ బహుమతి రావడం అక్కడి నుంచే ఆయన జీవితంలో ఒక కొత్త పాటల వెలుగు నింపింది/చదువు పూర్తిగా కాకుండానే చలనచిత్రం రంగంలోకి బాలు ప్రవేశించారు సంగీత దర్శకుడు కోదండ పాణి బాలుకు అవకాశాలు కల్పించారు శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న చిత్రంతో సినీ గాయకుడిగా తెరమీదకి వచ్చారు తెలుగు తమిళం కన్నులు మలయాళం సినిమా నుండి ఆయనకు ఎన్నో అవకాశాలు వచ్చాయి వాటిని అన్నిటిని ఆయన ఉపయోగించుకుని తన ప్రతిభను చూపారు/కవి భావాన్ని సూటిగా పేక్షకులు వద్దకు తీసుకు వెళ్ళగల సత్తా బాలుగళానికి ఉంది సహజసిద్ధమైన ప్రతిభ ఆయనకు రాణింపు తెచ్చింది/ప్రధాన మాధుర్యాన్ని గమనించి ఆయన చేసే విచారణ పాటను పండిత పామర జన రంజికమై ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది/శంకరాభరణం సాగర సంగమం లాంటి తెలుగు చిత్రాలే కాకుండా హిందీ చిత్రంలో కూడా ఆయన పాడిన పాటలు ప్రేక్షకులు హృదయాలు పలకరించాయి/సినీ ప్రస్థానంలో 40వేల పాటలు 11 భాషల్లో పాడి 40 సినిమాలకు సంగీత దర్శకత్వం వహించి ప్రపంచంలోనే ఒక అరుదైన రికార్డు సృష్టించారు బహుముఖ ప్రజ్ఞాశాలి గాన గంధర్వుడు బాలు ఎన్నో పాటలకు జాతీయ పురస్కారాలు లభించాయి/ పాడుతా తీయగా కార్యక్రమం ద్వారాబుల్లితెరకు పరిచయమై కొత్తగాయనీ గాయకులను సమాజానికి అందించారు/2016 నవంబర్ లోగోవాలో జరిగిన 47వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో బాలుకు" శత వసంత భారతీయ చలనచిత్ర మూర్తిమత్వం" పురస్కారం పొందారు ఇది తెలుగువారికి అందరికీ ఎంతో గర్వకారణం/2001లో పద్మశ్రీ భారత ప్రభుత్వం1999 లోడాక్టరేట్ 2011 కేంద్ర ప్రభుత్వంపద్మభూషణ్ ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ పురస్కారం తోపాటు ఎన్నో అవార్డులు పొందారు/ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి 29 సార్లు నంది పురస్కారం పొందిన మొట్టమొదటి సినీ గాయకుడు బాలు/నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారు పాడుతా తీయగా అంటూ నీ మధుర గానామృతాన్ని మాకు చవిచూపావు/ నీ గానం మధురం నీ పలుకు పరవశం నీ పిలుపు ఆనందం నీ మాట మాకు బాట/నీ కీర్తి అజరామరం నీ పాటల గుడిలో పూజారిగా ఎదురు చూస్తూ ఉంటాం/పాట దీపపు కాంతి వెలుగులో మనిషికి మనిషికి మధ్య అనుబంధం నీ పాటతో విశ్వరూపంతో కాలాన్ని గెలిచిన మీ ఉన్నత వ్యక్తిత్వం/ఐదు తరాలుగా ఎన్టీఆర్ అక్కినేని కృష్ణ శోభన్ బాబు ఎంజీఆర్ శివాజీ గణేష్ జెమినీ గణేష్ నుండి నేటి ప్రస్తుత కథానాయకుల వరకు పాటలు పాడి తన ప్రతిభను నిరూపించుకున్న గాయక శిఖరం బాలు/ సినిమాల్లో హృదయాలను కదిలించేమధుర గానంతో అడుగడుగునా విరబూసిన మధువనం బాలు గొంతు2020 సెప్టెంబర్ 25వ తేదీన పాటల తోటను మనకు ఇచ్చి అంతిమ శ్వాస వదిలారు./

డాక్టర్ నల్లా నరసింహమూర్తి
సీనియర్ తెలుగు లెక్చరర్
శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు
ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణా ఉభయతెలుగు రాష్ట్రాల
అధ్యాపక సంఘం ఉపాధ్యక్షులు
కురసాల వారి వీధి

వెన్నుపోట్ల పితామహుడు జగన్‌రెడ్డే

నోటికి వచ్చినట్లు అబద్ధాలు చెప్పడం, వెన్నుపోటు రాజకీయాలు చెయ్యడం జగన్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. చంద్రబాబుది వెన్నుపోటు అంటూ వెకిలి విమర్శలు చెయ్యడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. చంద్రబాబుది వెన్నుపోటు కాదు, దుష్ట శక్తి నుంచి పార్టీని రక్షించుకోవడం. కుటుంబ సభ్యులు, మెజారిటీ శాసనసభ్యులు కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబును ఆనాడు ఎన్నుకున్నారు. పార్టీ యంత్రాంగం%-%ప్రజలు ఆ నిర్ణయాన్ని అంగీకరించి, 1999 ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీని గెలిపించారు. అయినా దానిని వెన్నుపోటుగా చిత్రించి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నాడు జగన్‌రెడ్డి. మహాభారతంలో పౌండ్రక వాసుదేవుడు అనే ఒక క్యారెక్టర్ ఉంది. అందులో తానే అసలైన శ్రీకృష్ణుడిని అని భావిస్తూ అవే వేష భాషలతో ప్రజలను నమ్మించడానికి ఆయన ప్రయత్నించేవారు. నేడు ఆధునిక భారతంలో కూడా జగన్ వంటి వాళ్లను పౌండ్రక వాసుదేవుడుగా పరిగణించాల్సి ఉంటుంది. అయితే ఎవరు అసలైన శ్రీకృష్ణుడో, ఎవరు నకిలీనో ప్రజలు తెలుసుకోవాలి. విషాదం ఏమిటంటే గంజాయి మొక్కలను చూసి తులసి మొక్కలు తలదించుకోవాల్సి దుస్థితి జగన్ పాలనలో నెలకొన్నది. జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా ప్రకటించిన జగన్ రెడ్డి, ప్రజల తరపున అడుగుతున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలడా? తండ్రి హెలికాప్టర్ ప్రమాదంలో దారుణంగా దుర్మరణం చెందితే, కనీసం ప్రమాదస్థలికి వెళ్ళి భౌతికకాయాన్ని తీసుకురావడానికి ప్రయత్నించకుండా తాను ముఖ్యమంత్రి కావడానికి ఎమ్మెల్యేలతో సంతకాల సేకరణకి శ్రీకారం చుట్టిన జగన్, తాను ఏదో పులు కడిగిన ముత్యంలా ఇతరులను వెన్నుపోటుదారులుగా చిత్రించడానికి సిగ్గు అనిపించడం లేదా? రాజశేఖరరెడ్డి మరణానంతరం జగన్‌ను వెంటనే సీఎం చేయడానికి ఒప్పుకోకుండా రోశయ్యను ముఖ్యమంత్రిగా నియమించింది కాంగ్రెస్ పార్టీ. తనకి ముఖ్యమంత్రి పదవి ఇవ్వలేదని రోశయ్యకి సహకరించకుండా నానా ఇబ్బందులు పెట్టారు. శాంతిభద్రతలు అస్థిరం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ధర్నాలు, ర్యాలీలు చేశారు. జగన్ మీడియా సాక్షి టీవీ, పత్రిక ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తూ తప్పుడు కథనాలు రాసి ప్రభుత్వాన్ని బదనాం చేసి, రోశయ్యకు వెన్నుపోటు పొడవలేదా? తర్వాత కాంగ్రెస్ పార్టీ కిరణ్‌కుమార్ రెడ్డిని ముఖ్యమంత్రిగా నియమించింది. దీంతో ఆయన ప్రభుత్వంపై ఘర్షణాత్మక వైఖరి తీసుకుని, ప్రభుత్వ విధానాలను బహిరంగంగా విమర్శించారు. ఆ సమయంలో జగన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని బహిరంగంగా ఎదిరించారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాలలో తనకు న్యాయం జరగలేదని భావించి, తనకి సోనియాగాంధీ ముఖ్యమంత్రి పదవి ఇవ్వలేదని కోపంతో 2011 మార్చి 12న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించారు. అది కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడవటం కాదా? ఏ సిద్ధాంతంపై విభేదించి కాంగ్రెస్ నుంచి బయటికి వచ్చి కొత్త పార్టీ పెట్టారు? తండ్రి ముఖ్యమంత్రిగా ఉండబట్టే కదా, ఆ అధికారాన్ని అడ్డం పెట్టుకొని వేల కోట్ల రూపాయలు ప్రజాధనం దోపిడీ చేసి, ఆ సొమ్ముతోనే కాదా రాజకీయ పార్టీని స్థాపించింది? జగన్ అధికారం కోసం ఆడే జగన్నాటకాలు అన్నీ దోచుకొన్న డబ్బును కాపాడుకోవడానికి, అక్రమాలు అన్నీ సక్రమం చేసుకోవడానికి తప్ప, ప్రజల కోసం మాత్రం కాదు.రాష్ట్ర విభజన సమయంలో తెలుగుదేశం పార్టీ రెండు తెలుగు రాష్ట్రాలకు సమన్యాయం చెయ్యాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ ఇచ్చింది. అయితే జగన్‌రెడ్డి%-% తెలంగాణ అంశంలో బాధ్యతాయుతమైన రాజకీయ పార్టీగా మేము మా వైఖరిని తెలియజేస్తున్నాము. 2011, జూలై 8%-%9 తేదీలలో జరిగిన మా పార్టీ మొదటి ప్లీనరీలో తీసుకున్న నిర్ణయం ప్రకారం... తెలంగాణ ప్రజల మనోభావాలను పార్టీ గౌరవిస్తుందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3ని ఉపయోగించి రాష్ట్రాన్ని విభజించమని ఎం.వి. మైసూరారెడ్డి, కె.కె. మహేందర్‌రెడ్డి ద్వారా కేంద్రానికి లేఖ పంపి, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వెన్నుపోటు పొడిచాడు జగన్‌రెడ్డి. అది తెలుసుకొన్న ప్రజలు జగన్‌రెడ్డిని 2014 ఎన్నికల్లో ఓడించారు. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అగమ్యగోచరంగా మారిన అత్యంత కీలక తరుణంలో ప్రజలు తమను ఒడ్డుకు చేర్చే బాధ్యతను సమర్థ నాయకుడు చంద్రబాబుకే అప్పగించారు. బాబు ఐదేళ్ల పాలనలో నవ్యాంధ్ర అద్భుత ప్రగతి సాధించింది. అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను దేశం ముందు నిలిపారు చంద్రబాబు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా సంక్షేమ పథకాల అమలులో దేశంలో ఆంధ్రప్రదేశ్‌ని ఆదర్శంగా నిలిపారు. ప్రజా సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి నిర్ణయాలు చేయాల్సిన అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి, తన బాధ్యతను విస్మరించి అసెంబ్లీకి వెన్నుపోటు పొడిచారు జగన్‌రెడ్డి. సొంత బాబాయి వివేకానందరెడ్డి గొడ్డలి పోటు హత్య వెనుక జగన్ ఉన్నాడని జనం అనుకొంటున్నారు. బాబాయి మరణం గుండెపోటు వల్ల అని వారిని నమ్మించే ప్రయత్నం చేశారు. ఆస్తులు పంపకం విషయంలో సొంత చెల్లిని, తల్లిని కూడా బయటకు గెంటి, వారికి వెన్నుపోటు పొడిచాడు. ఎన్నికల్లో తల్లిని, చెల్లిని ఉపయోగించుకొని తర్వాత బయటికి గెంటి వెయ్యడం వెన్నుపోటు కాదా? సొంత చెల్లి షర్మిల పైకి తన ఉన్మాద మూకను ఉసిగొల్పి, నీచ రాజకీయాలు చేయలేదా? సెప్టెంబర్ 4, 2014న అసెంబ్లీ ఏకగ్రీవంగా అమరావతిని రాజధానిగా అంగీకరిస్తూ అన్నీ రాజకీయపక్షాల మద్దతుతో అసెంబ్లీలో తీర్మానం చేసింది అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం. 'రాజధాని రాష్ట్రానికి నడిబొడ్డున ఉండాలి, కనీసం 30వేల ఎకరాలు కావాలి, 13 జిల్లాల చిన్న రాష్ట్రం కాబట్టి ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడం ఇష్టంలేక అమరావతి రాజధానిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నా... అంటూ రాష్ట్రానికి మధ్యలో ఉండేలా చూడండని, విజయవాడ పరిసర ప్రాంతాల్లో రాజధాని నిర్మాణాన్ని తానెప్పుడూ వ్యతిరేకించలేద'ని అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ చెప్పలేదా? 2019లో అబద్ధాలను పదేపదే వల్లెవేసి అవే నిజాలుగా జనాన్ని నమ్మించి అధికారంలోకి వచ్చి, రాజధానిపై తాను చెప్పిన దానికి విరుద్ధంగా, మూడు రాజధానులు అంటూ కొత్త పల్లవిని అందుకున్నాడు.విద్వేష రాజకీయాలతో ప్రాంతాల మధ్య వైషమ్యాలను ఎగదోశాడు. అమరావతి ముంపు ప్రాంతమని, ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా అవినీతి జరిగిందని, అమరావతి శ్మశానం, ఎడారి అని అబద్ధాలు, అర్ధసత్యాలు, అభాండాలతో, రాజకీయ నాటకాలు ప్రదర్శించి, అమరావతికి రెక్కలు విరిచాడు. అభివృద్ధిని అడ్డుకొని, విధ్వంసం చేసి, రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచాడు. ఇప్పుడు ఏమీ ఎరగనట్టు జనం ముందుకొచ్చి శ్రీరంగనీతులు చెబుతున్నాడు. తన పాతకాలూ, ఘాతుకాల పట్ల పశ్చాత్తాప పడకుండా ఏదో జరిగిపోతున్నట్లు కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నాడు. ఐదేళ్ల జగన్ పాలనను ఒక పీడకలగా ప్రజలు గుర్తుపెట్టుకుంటూనే ఉంటారు. తన ఉనికి కాపాడుకోవడానికి జూన్ 4వ తేదీ వెన్నుపోటు దినం అంటూ విన్యాసాలు చేస్తున్నారు. ఎన్నికల ముందు నేను ఉన్నాను, నేను విన్నాను అంటూ అనేక ఆచరణ ఎరుగని హామీలిచ్చి అధికారంలోకి వచ్చి అన్ని పథకాలకు కోతలు పెట్టి, అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనుడు జగన్. ముందు ఆయన పొడిచిన వెన్నుపోట్లకు సమాధానం చెప్పాలి. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపీకి 11 సీట్లిచ్చి ఇంట్లో కూర్చోబెట్టినా, జగన్ పద్ధతుల్లో వీసమెత్తు మార్పు రాలేదు.

అణు ఒప్పందం: అమెరికా ప్రతిపాదనపై ఇరాన్ సుప్రీం లీడర్ అసంతృప్తి

ఇరాన్‌తో అణు కార్యక్రమం విషయంలో ఒక అంగీకారానికి వచ్చేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ దిశగా ఇరు దేశాల మధ్య కీలక ముందడుగు పడింది. ఒమన్ రాజధాని మస్కట్‌లో జరిగిన సమావేశంలో, చర్చలను కొనసాగించాలని ఇరు పక్షాలు నిర్ణయించాయి.అయితే, అణు ఒప్పందానికి సంబంధించి అమెరికా నుంచి అందిన ప్రాథమిక ప్రతిపాదనపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ విమర్శలు గుప్పించారు. అమెరికా ప్రతిపాదన తమ దేశ ప్రయోజనాలకు పూర్తి విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు."దేశంలో వంద అణు విద్యుత్ కేంద్రాలు నిర్మించినా, దేశం ఆర్థికంగా పరిపుష్టి సాధించకపోతే ఆ కేంద్రాల వల్ల ప్రయోజనం ఉండదు. మళ్లీ నిధుల కోసం అమెరికా ముందు చేయి చాచాల్సిన పరిస్థితి వస్తుంది" అని ఖమేనీ అన్నారు. అయినప్పటికీ, అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని ఆయన పూర్తిగా తోసిపుచ్చలేదు. అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ, అమెరికా చేసిన నిర్దిష్ట ప్రతిపాదనల వివరాలు మాత్రం ఇంకా అధికారికంగా వెలుగులోకి రాలేదు.ఆక్సియోస్ అనే ఒక వార్తా వెబ్‌సైట్ కథనం ప్రకారం, ఇరాన్ తన చుట్టుపక్కల దేశాలతో కలిసి ఒక కన్సార్టియం ఏర్పాటు చేసి యురేనియం శుద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అమెరికా ఒక ప్రతిపాదన చేసింది. అయితే, ఈ ప్రతిపాదన వల్ల ఇరాన్‌కు ఎంత మేరకు ప్రయోజనం చేకూరుతుంది లేదా నష్టం వాటిల్లుతుందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.ఒకవేళ ఇరు దేశాల మధ్య ఈ ఒప్పందం కుదరకపోతే, ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఇరాన్ ఆర్థిక వ్యవస్థ మరింతగా కుప్పకూలే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. మరోవైపు, ఈ పరిణామం మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చడానికి దారితీయవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

కన్నప్ప హార్డ్ డిస్క్..
ఏం జరిగిందో చెప్పిన మూవీ టీమ్!

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప హార్డ్ డిస్క్ వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మూవీకి సంబంధించిన హార్డ్ డ్రైవ్ ను అనుమతి లేకుండా తీసుకెళ్లారని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ హైదరాబాద్ లోని ఫిల్మ్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, దర్యాప్తు ప్రారంభించారు.అయితే ఆ విషయంపై సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో కన్నప్ప నిర్మాణ సంస్థ 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ అధికారికంగా స్పందించింది. కన్నప్పలోని రెండు ప్రధాన పాత్రల మధ్య కీలకమైన యాక్షన్ సీక్వెన్స్ తో పాటు కీలకమైన %ఎఖీశ% వర్క్ ఉన్న హార్డ్ డ్రైవ్ మిస్ అయిందని వెల్లడించింది.ముంబైలోని హైవ్ స్టూడియోస్ నుంచి తమ కార్యాలయానికి హార్డ్ డ్రైవ్ రావాల్సి ఉందని తెలిపింది. కానీ పార్సిల్ ను తమకు రాకుండా చట్టవిరుద్ధంగా అడ్డగించారని పేర్కొంది. చరిత అనే మహిళ సూచనల మేరకు శ్రీ రఘు అనే వ్యక్తి సంతకం చేసి ప్యాకేజీని తీసుకున్నారని చెప్పింది. వారిద్దరూ 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ఉద్యోగులు, ప్రతినిధులు కారని వెల్లడించింది.దీంతో అది దొంగతనమేనని తెలిపింది. అందుకే పోలీసులకు ఫిర్యాదు చేశామని, దీని వెనుక ఉన్న వారికి సంబంధించిన పూర్తి వివరాలను దర్యాప్తు అధికారులకు అందించామని చెప్పింది. ఈ వ్యవహారాన్ని ఎవరు నడిపించారనేది రహస్యం కాదు, ఆ శక్తుల గురించి తమకు బాగా తెలుసని పేర్కొంది. వారి ఉద్దేశం స్పష్టంగా ఉందని వెల్లడించింది.అయితే హార్డ్ డిస్క్ ను దొంగిలించిన వ్యక్తులే కన్నప్ప మూవీ రిలీజ్ ను ఆపడానికి, 90 నిమిషాలకు పైగా ఫుటేజ్ ను లీక్ చేయడానికి ప్రణాళికలు వేస్తున్నారని ఇటీవల విశ్వసనీయ నిఘా వర్గాలు వెల్లడించాయని చెప్పింది. అందుకే ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేశారని, కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొంది.పరిశ్రమలో ఇటువంటి చౌకబారు వ్యూహాలు అమలు చేయడం నిరాశపరిచిందని, తెలుగు సినిమా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతున్న సమయంలో ఇలాంటి స్థాయికి దిగజారడం అవమానకరమని కన్నప్ప నిర్మాణ సంస్థ తెలిపింది. కన్నప్పను సినిమాటిక్ ల్యాండ్ మార్క్ గా మార్చడానికి అచంచలమైన నిబద్ధతతో తమ టీమ్ ఐక్యంగా ఉన్నట్లు పేర్కొంది.పిరికి ప్రయత్నాలకు తాము భయపడమని, ఎప్పటిలాగే నిజం గెలుస్తుందని నమ్ముతున్నామని తెలిపింది. ఏదైనా పైరేటెడ్ కంటెంట్ బయటపడితే దాన్ని ప్రసారం చేయవద్దని కోరుతున్నట్లు తెలిపింది. మూవీ కోసం కొన్నేళ్లుగా కష్టపడుతున్న నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అండగా నిలబడాలని కోరుతున్నట్లు చెప్పింది.

జాన్వీ కోలీవుడ్ డెబ్యూ ఆ హీరోతోనా?

జాన్వీ కపూర్ కోలీవుడ్ డెబ్యూ ప్రయత్నాలు మొదలు పెట్టిందా? చెల్లెలు ఖుషీ కపూర్ కంటే ముందుగానే అక్క లాంచ్ అవుతుందా? అంటే అవుననే లీకులందుతున్నాయి. ప్రస్తుతం జాన్వీ బాలీవుడ్...టాలీవుడ్ కెరీర్ దేదీ వ్యమానాంగా సాగిపోతుంది. రెండు భాషల్లోనూ బిజీ నాయికగా కొనసాగుతుంది. దేవర చిత్రంతో పాన్ ఇండియాలోనూ పరిచయమైంది. ప్రస్తుతం రామ్ చరణ్ కి జోడీగా పెద్దిలో నటిస్తుంది.ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇందులో జాన్వీ పెర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి నెలకొంది. జాన్వీ నేడు ఇంత బిజీ అయిందంటే అందుకు కారణం డాడ్ బోనీకపూర్ ప్లానింగ్. తండ్రి సూచనలు.. సలహాలు పాటిస్తూనే ఈ దశకే చేరుకుంది. అయితే కోలీవుడ్ లో మాత్రం ఇంకా లాంచ్ అవ్వలేదు. తొలుత అక్కడే లాంచ్ అవుతుందని ప్రచారం జరిగింది. కానీ అది సాధ్యపడలేదు.ఈ నేపథ్యంలో రెండవ కుమార్తె నైనా తమిళ్ లో లాంచ్ చేసి...టాలీవుడ్ తో బ్యాలెన్స్ చేయాలని బోణీ కపూర్ భావించారు. కానీ అంతకంటే ముందే జాన్వీ లాంచ్ అయ్యేలా కనిపిస్తోంది. ఇటీవలే బోణీ కపూర్ చెన్నైలో ధనుష్ తో భేటీ అయినట్లు సమాచారం. దీనిలో భాగంగా జాన్వీ కపూర్ డెబ్యూ విషయంలో ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం మొదలైంది.అదే నిజమైతే ధనుష్ 57వ చిత్రంతోనే జాన్వీ లాంచ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఈ చిత్రాన్ని ధనుష్ స్వీయా దర్శకత్వంలో ప్లాన్ చేస్తున్నాడు. ప్రస్తుతం ధనుష్ ఇడ్లీకడై చిత్రీకరణ పూర్తి చేసి రిలీజ్ పనుల్లో ఉన్నాడు. ఈ చిత్రాన్ని ఆయనే స్వీయా దర్శకత్వంలో నిర్మిస్తున్నాడు. బాలీవుడ్ లో తేరే ఇష్క్ మేలో నటిస్తున్నాడు. ఈ రెండు చిత్రాల అనంతరం ధనుష్ 56వ చిత్రం మారిసెల్వరాజ్ దర్శకత్వంలో రూపొందుతుంది. అనంతరం 57వ చిత్రం పనుల్లో ధనుష్ బిజీ అవుతాడు.

మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ ఓటీటీ డేట్ ఫిక్స్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తాజా చిత్రం 'తుడారుమ్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మధ్య కాలంలో డబ్బింగ్ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. థియేటర్లలోనే కాకుండా ఓటీటీలో ఇతర భాషల సినిమాలను డబ్బింగ్ వర్షన్ చూసి మురిసి పోతున్న ప్రేక్షకులు చాలా మంది ఉన్నారు. తెలుగు ప్రేక్షకుల్లో ఎక్కువ శాతం మలయాళ సినిమాలను ఇష్టపడుతున్నారు. హిందీ ప్రేక్షకులు ఎక్కువ శాతం మంది తెలుగు డబ్బింగ్ సినిమాలను ఇష్టపడుతున్నారు. మలయాళం సినిమాలను దేశ వ్యాప్తంగా అన్ని భాషల ప్రేక్షకులు అభిమానిస్తూ ఉంటారు. ముఖ్యంగా మలయాళ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయిన సినిమాలకు అక్కడ ఇక్కడ అని కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇండియన్ సినీ ప్రేమికుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తాజా చిత్రం 'తుడారుమ్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. వరల్డ్ బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.250 కోట్ల వసూళ్లు రాబట్టడం ద్వారా రికార్డ్ బ్రేక్ చేసిన ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ జియో హాట్‌స్టార్ స్ట్రీమింగ్‌కి సిద్ధం అయింది. ముందుగా అనుకున్న ప్రకారం ఇప్పటికే సినిమా స్ట్రీమింగ్ మొదలు కావాల్సి ఉంది. ఏప్రిల్ మూడో వారంలో విడుదలైన ఈ సినిమాను మే మూడో వారంలో ఓటీటీ స్ట్రీమింగ్ చేయాలని భావించారు. కానీ ఇప్పటికీ థియేటర్‌లో స్ట్రీమింగ్ అవుతున్న కారణంగా ఓటీటీ స్ట్రీమింగ్ వాయిదా వేశారు. వారం ఆలస్యంగా సినిమాను జియో హాట్‌స్టార్ వారు స్ట్రీమింగ్‌కు రెడీ చేశారు. వే తుడారుమ్ సినిమాను మే 30 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు జియో హాట్‌స్టార్ అధికారికంగా ప్రకటించింది. మలయాళంతో పాటు ఇతర భాషల్లోనూ డబ్ అయ్యి థియేట్రికల్ రిలీజ్ అయిన ఈ సినిమాను ఎక్కువ శాతం మంది థియేటర్‌లో చూడలేక పోయారు. అందుకే ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ఎక్కువ శాతం మంది అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్‌లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ సినిమాను ఓటీటీ ద్వారా కచ్చితంగా అత్యధికులు చూసే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మలయాళ సినిమా అదీ సూపర్ స్టార్ సినిమా కావడంతో ఓటీటీలో తుడారుమ్ కి కచ్చితంగా మంచి డిమాండ్ ఉండే అవకాశాలు ఉన్నాయి. మోహన్‌లాల్‌తో పాటు ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ శోభన నటించారు. తరుణ్ మూర్తి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను ఎం రంజిత్ నిర్మించారు. భారీ మొత్తానికి ఈ సినిమాను కొనుగోలు చేసిన జియో హాట్‌స్టార్ వారు కచ్చితంగా పెట్టిన పెట్టుబడికి రెట్టింపు లాభం దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. టాక్సీ డ్రైవర్‌గా ప్రశాంతమైన జీవితం సాగించే షణ్ముగం అలియాస్ బెంజ్ తన కారు కోసం చేసే పోరాటం గురించి ఈ సినిమా కథ. ఫ్యామిలీకి అత్యంత ప్రాముఖ్యత ఇచ్చే వ్యక్తి జీవితంలో ఎదురయ్యే సంఘటనల ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సినిమాలో మోహన్ లాల్, శోభనల నటన విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. అందుకే ఓటీటీలో సినిమా స్ట్రీమింగ్ మొదలు అయితే కచ్చితంగా ఓ రేంజ్‌లో సోషల్ మీడియాలో సందడి చేయడం ఖాయం.

బిగ్‌బికి అసహనం.. నా గురించి వాళ్లకి ఎందుకు?

ఆయన చేస్తున్న కొన్ని పనులు, చేసిన వ్యాఖ్యలు, పోషించిన పాత్రలను పదే పదే నెటిజన్స్ ట్రోల్ చేస్తూ ఉన్నారు. తాజాగా ఆ ట్రోల్స్ పై తన బ్లాక్‌లో, సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్‌లోనూ అమితాబచ్చన్ ఘాటుగా స్పందించారు. సినిమా ఇండస్ట్రీలో ఉన్న అందరూ ఏదో ఒక సమయంలో, ఏదో ఒక విషయంలో విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా స్టార్స్‌ను యాంటీ ఫ్యాన్స్ చాలా దారుణంగా విమర్శించడం మనం చూస్తూనే ఉంటాం. ఆ భాష.. ఈ భాష అని కాకుండా అన్ని భాషలకు సంబంధించిన స్టార్స్ ట్రోల్స్ ఎదుర్కొంటూనే ఉన్నారు. సోషల్ మీడియాలో గత కొన్నాళ్లుగా బాలీవుడ్ మెగాస్టార్, బిగ్‌బి అమితాబచ్చన్ విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆయన చేస్తున్న కొన్ని పనులు, చేసిన వ్యాఖ్యలు, పోషించిన పాత్రలను పదే పదే నెటిజన్స్ ట్రోల్ చేస్తూ ఉన్నారు. తాజాగా ఆ ట్రోల్స్ పై తన బ్లాక్‌లో, సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్‌లోనూ అమితాబచ్చన్ ఘాటుగా స్పందించారు. బిగ్‌బి ట్రోల్స్ పై స్పందిస్తూ... చాలా మంది నా స్టైల్‌ను మార్చమంటున్నారు, కొందరు నేను అలా చేయకూడదు, ఇలా చేయాలని సూచిస్తున్నారు. మరికొందరు నేనే ఏం చేసినా తప్పుబడుతున్నారను. కొందరు నేను చేసే వ్యాఖ్యలను విమర్శిస్తున్నారు. అక్కడకు వెళ్ల కుండా ఉండాల్సిందని కొందరు అంటే, ఇక్కడకు వెళ్లాల్సిందని కొందరు అంటున్నారు. నేను ఏం చేయాలి, నేను ఎలా ఉండాలి అనే విషయాలను వారు పదే పదే నాకు చెప్పడం విద్వూరంగా అనిపిస్తుంది. వారు నన్ను ఉద్దేశించి సోషల్ మీడియాలో చేస్తున్న వ్యాఖ్యలతో, విమర్శలతో విసిగి పోయాను. వారు అందరికీ సమాధానం చెప్పాలనే ఉద్దేశంతో తాను ఈ బ్లాగ్ రాసుకు వచ్చాను అన్నట్లుగా చెప్పుకొచ్చారు.నేను నా గురించి స్వేచ్ఛగా ఉండాలి అనుకుంటాను, అలాగే ఇతరులు ఎలా ఉంటున్నారు అనేది పట్టించుకుంటాను. నా జీవితంలో చాలా మందితో నేను విలువైన సంబంధాన్ని, సాన్నిహిత్యంను కలిగి ఉన్నాను. వారి పట్ల నాకు ఎప్పుడూ గౌరవ మర్యాదతో పాటు అభిమానం ఉంటుంది. ప్రతి విషయంలోనూ నేను అందరితో పాటు నా వ్యక్తిగత జీవితం ఉండాలని భావిస్తాను. కానీ కొందరు మాత్రం నన్ను ఇలా ఉండాలి, అలా ఉండాలి, ఇలా మాట్లాడాలి అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. వారందరూ నా నుంచి ఏది కావాలి అనుకుంటున్నారో అది కాకుండా మరేదైనా వస్తే తట్టుకోలేక పోతున్నారు. కానీ నేను మాత్రం ఏం చేయాలి అనుకుంటానో అదే చేస్తానని తన తండ్రి రాసిన కవిత్వంను ఈ సందర్భంగా తన బ్లాగ్‌లో పోస్ట్ చేశారు. ఇదే సమయంలో బిగ్‌బి దేశ ఆర్థిక వ్యవస్థ గురించి స్పందించారు. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలవడం పట్ల అమితాబ్ సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో మరింత ముందుకు దేశం వెళ్తుందనే నమ్మకం, విశ్వాసం తనకు ఉందని అమితాబ్ చెప్పుకొచ్చారు. రాబోయే రెండున్నర, మూడు ఏళ్లలో ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుంది అనే విశ్వాసంను అమితాబ్ వ్యక్తం చేశారు. ఇండియా సాధించిన ఆర్థిక వృద్ధిని అమితాబ్ కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లకే ఈ స్థాయి పురోగతి సాధించడం అనేది అతి గొప్ప విషయంగా అమితాబ్ బచ్చన్ అభివర్ణించారు. స్పెషల్ ప్రెస్ నోట్ రిలీజ్ తాజాగా ఇండియా-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో అగ్ని వీరులు సాగించిన పోరాటంపైనా అమితాబ్ ప్రశంసలు కురిపించారు. వారు దేశాన్ని కాపాడటంలో ముందు నిలిచారు. వారి వల్లే ఇప్పుడు దేశం భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంది. దేశం యొక్క భద్రత విషయంలో ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదు. అన్ని రకాల సేనలు సంసిద్ధంగా ఉండటం వల్ల శత్రువులు ఎక్కడ నుంచి వచ్చిన తుదముట్టించేందుకు రెడీగా ఉన్నారని అమితాబ్ చెప్పుకొచ్చారు. తనపై వస్తున్న ట్రోల్స్‌కు సమాధానం చెబుతూనే దేశ ఆర్థిక వ్యవస్థ, సైనిక వ్యవస్థ గురించి బిగ్‌బి చేసిన వ్యాఖ్యలు, ఆయన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

టెలిగ్రామ్ స్కామ్..
అలెర్ట్ చేసిన తెలుగు బ్యూటీ..

తెలుగు బ్యూటీ, హీరోయిన్ పూజిత పొన్నాడ గురించి అందరికీ తెలిసిందే. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటూ.. అప్డేట్స్ అండ్ పిక్స్ షేర్ చేస్తుంటుంది. మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకున్న అమ్మడు.. తన పేరును ఉపయోగించి ప్రజలను మోసం చేస్తున్న టెలిగ్రామ్ స్కామ్ గురించి తాజాగా మాట్లాడింది.స్కామర్స్ పంపుతున్న మెసేజెస్ స్క్రీన్ షాట్స్ ను షేర్ చేసిన పూజిత.. ముగ్గురు ఇన్ స్టాగ్రామ్ అకౌంట్స్ ఫాలో అయితే రూ.180 డబ్బులు ఇస్తామని మోసం చేస్తున్నట్లు తెలిపారు. అస్సలు తాను టెలిగ్రామ్ లో లేనని క్లారిటీ ఇచ్చారు. ఇలా చేయమని ఎవరినీ ఎప్పుడూ అడగలేదని వెల్లడించారు.'డబ్బు కోసం నన్ను ఫాలో అవ్వమని టెలిగ్రామ్ లో సందేశాలు వస్తున్నాయని నాకు చాలా మెసేజ్ లు వస్తున్నాయి. ఇలాంటి స్కామ్ లా బారినపడొద్దు. నేను టెలిగ్రామ్‌లో లేను. దయచేసి ఫ్రీ గా వచ్చిన డబ్బుల కోసం వెంపర్లాడొద్దు. ఎవరూ మోసపోవద్దు" అంటూ పూజిత పొన్నాడ ఇప్పుడు సోషల్ మీడియాలో తెలిపారు.ఇక పూజిత కెరీర్ విషయానికొస్తే.. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జన్మించిన ఆమె, తన తండ్రి జాబ్ రీత్యా ఢిల్లీ, చెన్నై వంటి నగరాల్లో పెరిగింది. చెన్నైలోని %ూ=వీ% ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ లో బీటెక్ పూర్తిచేశారు. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో ఉద్యోగం చేశారట.2015లో ఉప్మా తినేసింది అనే షార్ట్ ఫిల్మ్ తో సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన పూజిత.. 2016లో ఊపిరి మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమాలో గ్యాలరీ మేనేజర్ పాత్ర పోషించారు. 2018లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ అయిన రంగస్థలం చిత్రంలో ఆది పినిశెట్టి ప్రియురాలి పాత్రలో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు.2019లో సీనియర్ నటుడు రాజశేఖర్ కల్కి మూవీలో ఎస్ఐ పాత్రలో మెప్పించారు. హ్యాపీ వెడ్డింగ్, రాజు గాడు, మిస్ ఇండియా, రావణాసుర, ఓదెల రైల్వే స్టేషన్ లో కనిపించారు. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు మూవీతోపాటు. మరిన్ని సినిమాల్లో కూడా యాక్ట్ చేస్తున్నారు. మరి ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.